నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 27-12-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 110 పేజీలు:6 వెల: రూ.1/-

ఉగ్ర కుట్రను భగ్నం చేసిన జమ్మూకశ్మీర్ పోలీసులు.. ఆర్డీఎక్స్, డిటొనేటర్లు స్వాధీనం

న్యూఢిల్లీ, డిసెంబర్ 26:। ఉగ్ర కుట్రను భగ్నం చేసిన జమ్మూకశ్మీర్ పోలీసులు.. ఆర్డీఎక్స్, డిటొనేటర్లు స్వాధీనంఏఐ ఖనీశ్రీతిఇవ : జమ్మూకశ్మీర్‌లో పోలీసులు మరో ఉగ్ర కుట్రను భగ్నం చేశారు. ఉధంపూర్ జిల్లాలో సోమవారం తనిఖీలు జరిపిన పోలీసులు బస్తన్‌గఢ్ ప్రాంతంలో 15 కిలోల పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. వీటిలో 400 గ్రాముల ఆర్డీఎక్స్,7.62 ఎంఎం కాట్రిడ్జ్‌లు, 5 డిటొనేటర్లు లభ్యమయ్యాయి. జమ్మూ జోన్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ముకేశ్ సింగ్ ఈ విషయాన్ని ధ్రువీకరించారు.

సంఘటనా స్థలంలో కోడ్ సంతకాలు ఉన్న పేపర్ దొరికిందని, మరొక ఖాళీ కాగితం మీద నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా పేరు ఉందని ఆయన తెలిపారు. ఈ దాడికి కుట్ర పన్నిన అనుమానితుడిని అదుపులోకి తీసుకున్నట్టు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించి బసంత్‌గఢ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశామని, తదుపరి దర్యాప్తు చేపట్టామని రామ్‌నగర్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి భిషమ్ దూబే తెలిపారు.

సీనియర్ జర్నలిస్టు విజయబాబుకు గజ్జెల మల్లారెడ్డి జీవిత సాఫల్య పురస్కారం

హైదరాబాద్, డిసెంబర్ 26: ప్రముఖ పాత్రికేయులు, ఆంధ్రప్రదేశ్ సమాచార హక్కు చట్టం పూర్వ కమిషనర్ పి. విజయబాబుకు గజ్జల మల్లారెడ్డి జీవిత సాఫల్య పురస్కారాన్ని అందజేస్తున్నట్టు యోగివేమన విశ్వవిద్యాలయ ఉపకులపతి, గజ్జల మల్లారెడ్డి ట్రస్ట్ అధ్యక్షుడు ఆచార్య మునగల సూర్య కళావతి తెలిపారు. ఈ పురస్కారం కింద యాభై వేల రూపాయలు నగదు బహుమతి, జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేయనున్నారు. పాత్రికేయ రంగంలో విశేష సేవలు అందిస్తున్న వారిలో ఒకరికి ఏటా ఈ పురస్కారం ఇస్తున్నారు.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఘన స్వాగతం పలికిన సీఎం కేసీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 26: రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు హకీంపేట ఎయిర్‌పోర్టులో ముఖ్యమంత్రి కేసీఆర్ ఘనస్వాగతం పలికారు. రాష్ట్రపతిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలికిన వారిలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, సీఎస్ సోమేశ్ కుమార్, డీజీపీ మహేందర్ రెడ్డితో పాటు ఆర్మీ, నేవీ అధికారులు ఉన్నారు. అనంతరం భారత సైనికుల గౌరవ వందనాన్ని ద్రౌపది ముర్ము స్వీకరించారు.

శీతకాల విడిది కోసం ముర్ము ఇవాళ హైదరాబాద్‌కు వచ్చారు. నేటి నుంచి 5 రోజుల పాటు బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ముర్ము బస చేయనున్నారు. ఈ పర్యటన నేపథ్యంలో ఇవాళ ఉదయం శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న రాష్ట్రపతి.. ప్రత్యేక హెలికాప్టర్‌లో శ్రీశైలం వెళ్లారు. అక్కడ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న అనంతరం హకీంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు.

రత్న గర్భ గణపతి స్వామి వారిని దర్శించుకున్న.. రాష్ట్రపతి.. తెలంగాణ గవర్నర్

హైదరాబాద్, డిసెంబర్ 26:శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించి రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము..తెలంగాణ గవర్నర్ తమిళి సై. తదుపరి మల్లికా గుండంలో ప్రతిబింబించే ఆలయ విమాన గోపురాన్ని దర్శించుకున్నారు. అనంతరం శ్రీ భ్రమరాంబ దేవి అమ్మవార్లకు కుమార్చన జరిపించుకున్నారు. అనంతరం భారత రాష్ట్రపతి, తెలంగాణ గవర్నర్లను అర్చక స్వాములు, వేద పండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలను, శేష వస్త్రాలను, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి చిత్రపటాల జ్ఞాపికను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, స్థానిక ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, దేవదాయశాఖ కమిషనర్ డాక్టర్ హరి జవహర్ లాల్, ధర్మకర్తల మండలి అధ్యక్షులు రెడ్డి వారి చక్రపాణి రెడ్డి, దేవస్థానం ఈఓ లవన్నలు అందచేశారు.

ఎమ్మెల్యేలకు ఎర కేసులో తెలంగాణ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ!

హైదరాబాద్ డిసెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్),తెలంగాణలో నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఎర వేసిన కేసులో కేసీఆర్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసు దర్యాప్తును తెలంగాణ హైకోర్టు సీబీఐకి బదిలీ చేసింది. ఈ మేరకు తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దర్యాప్తు పట్ల నమ్మకం లేదని బీజేపీ నిందితులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్లను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు ఈ కేసు విచారణను సీబీఐకి అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.కాగా ఈ కేసును సీబీఐకి అప్పగించడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండబోదని సిట్ తరఫున అడ్వకేట్ జనరల్ కోర్టుకు నివేదించారు. ప్రస్తుతం కేసు దర్యాప్తు దశలో పురోగతి ఉన్నందున సిట్తో దర్యాప్తు చేయించాలని ఆయన విన్నవించారు. అయితే అడ్వకేట్ జనరల్ వాదనలను తెలంగాణ హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదు. ఇప్పటి వరకు జరిపిన దర్యాప్తు వివరాలను సీబీఐకి అందజేయాలని సిట్ను ఆదేశించింది. ఎమ్మెల్యేలకు ఎరకేసు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. తమ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు యత్నించారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఫిర్యాదు మేరకు సింహయాజీ రామచంద్రభారతి నందకుమార్లపై పోలీసులు కేసు నమోదు చేశారు.కేసు తీవ్రత దృష్ట్యా దర్యాప్తును తెలంగాణ ప్రభుత్వం సీవీ ఆనంద్ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందానికి అప్పగించిన సంగతి తెలిసిందే. అయితే సిట్ దర్యాప్తుపై నమ్మకం లేదంటూ బీజేపీ నిందితులు దాఖలు చేసిన పిటిషన్పై విచారణ చేపట్టిన న్యాయస్థానం తాజాగా కేసును సీబీఐకి అప్పగించింది. ఇప్పటి వరకు సేకరించిన ఆధారాలు వాంగ్మూలాలను సీబీఐకి అందజేయాలని సిట్ను ఆదేశించింది. ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేస్తూ.. ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను సైతం తెలంగాణ హైకోర్టు రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

కిక్కిరిసిన ఐసీయూలు, శ్మశానవాటికలు.. చైనీస్ పట్టణాల్లో పరిస్థితి దారుణం

న్యూఢిల్లీ, డిసెంబర్ 26: చైనాలో ఇప్పుడు మళ్లీ కోవిడ్ కేసులు పెరిగిన విషయం తెలిసిందే. దీంతో అక్కడ హాస్పిటళ్లు కిక్కిరిసిపోతున్నాయి. హుబై ప్రావిన్సులో పరిస్థితి చాలా భయానకంగా ఉందని తెలుస్తోంది. జ్వరంతో బాధపడుతున్న పేషెంట్లు చికిత్స కోసం హాస్పిటళ్ల చుట్టూ తిరుగుతున్నారు. బీజింగ్ సమీపంలో ఉన్న పట్టణంలో.. హాస్పిటళ్లలోని ఎమర్జెన్సీ వార్డులు నిండిపోయాయి. వ్యాధితో ఇబ్బందిపడుతున్న రోగులు.. హాస్పిటళ్లలో ఓపెన్ బెడ్స్ కోసం ఎదురుచూస్తున్నారు. హాస్పిటల్ కారిడార్లలో ఉన్న బెంచ్‌లపై కూడా పేషెంట్లను ట్రీట్ చేస్తున్నారు.

స్థానిక హాస్పిటళ్లలో రోగులు ఊపిరితిత్తుల స్కాన్‌లు చేయించుకుంటున్నారు. అయితే సీరియస్ కేసుల్ని ట్రీట్ చేయడం ఇబ్బందికరంగా మారుతోంది.

చిన్న చిన్న పట్టణాల్లో ఉన్న ఆస్పత్రులు.. రోగుల్ని పెద్ద నగరాలకు పంపుతున్నారు. బ్రీతింగ్ సమస్యలతో చాలా మంది పేషెంట్లు బాధపడుతున్నట్లు రిపోర్టులు వస్తున్నాయి. అంతర్జాతీయ మీడియా సంస్థలకు చెందిన జర్నలిస్టులు అక్కడి పరిస్థితిని భయానకంగా వర్ణిస్తున్నారు. హాస్పిటళ్లు, శ్మశానవాటికల్లో పరిస్థితి దారుణంగా ఉన్నట్లు చెబుతున్నారు.

బావోడింగ్, లాంగ్‌ఫాంగ్ జిల్లాల్లో కరోనా రోగుల అవస్థలు చెప్పలేని రీతిలో ఉన్నాయి. వచ్చే ఏడాదిలోపు చైనాలో సుమారు 20 లక్షల మంది మరణించే అవకాశాలు ఉన్నట్లు నిపుణులు భావిస్తున్నారు. రోగుల్ని లెక్కిస్తున్న తీరు సరిగా లేదని ప్రపంచ ఆరోగ్య సంస్థ చైనా తీరును ఖండిస్తోంది. చాలా వరకు పేషెంట్లు రెస్పిరేటర్లకు అతుక్కుపోతున్నారు.

శీతాకాల విడిది కోసం నగరానికి చేరుకున్న రాష్ట్రపతి

-గవర్నర్ తమిళిసై సౌందరరాజన్,మంత్రి సత్యవతి రాథోడ్ ఘన స్వాగతం

-బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో 30వ తేదీ వరకు రాష్ట్రపతి బస

హైదరాబాద్ డిసెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిదికోసం నేడు నగరానికి చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ , రాష్ట్ర గిరిజన, స్త్రీ - శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి సత్యవతి రాథోడ్ ఘన స్వాగతం పలికారు. సికింద్రాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో 30వ తేదీ వరకు రాష్ట్రపతి బస చేయనున్నారు. ఆమె విడిది కోసం రాష్ట్రపతి నిలయాన్ని శత్రుదుర్భేద్యంగా తీర్చిదిద్దారు. రాష్ట్రపతి నిలయంలో 6 భవనాలు, వెలపల ఉన్న 14 భవనాలను, చుట్టూ ఉన్న ప్రాంతాలను, ఉద్యానవనాలను అందంగా తీర్చిదిద్దారు. తాగునీటి సదుపాయాన్ని మెరుగుపర్చారు. అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేశారు. విషసర్పాలు, కీటకాలు ప్రవేశించకుండా ప్రత్యేక సిబ్బందిని నియమించారు. ఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం ఇప్పటికే రాష్ట్రపతి నిలయం పరిసరాలను తమ అధీనంలోకి తీసుకుంది.భద్రతా చర్యల్లో భాగంగా ప్రత్యేక ఎన్‌క్లోజర్లను ఏర్పాటు చేశారు. బొలారం-సికింద్రాబాద్ మధ్య ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశారు. రాష్ట్రపతి నిలయం పరిసర ప్రాంతాల్లో నిషేధాజ్ఞలు జారీ చేశారు. పాస్‌లు ఉన్న వారిని మాత్రమే లోనికి అనుమతించనున్నారు.

నేపాల్ ప్రధానిగా ప్రచండ ప్రమాణ స్వీకారం.. శుభాకాంక్షలు తెలిపిన మోదీ, చైనా

న్యూఢిల్లీ, డిసెంబర్ 26:। నేపాల్ కొత్త ప్రధానిగా పుష్ప కమల్ దహల్ అలియాస్ ప్రచండ నియమితులయ్యారు. ఈ మేరకు నేపాల్ రాష్ట్రపతి విద్యాదేవి భండారీ సోమవారం ఆయనతో ప్రమాణం చేయించారు. డిసెంబర్ 25న ప్రచండ నియామకాన్ని ప్రకటించగా.. మూడోసారి నేపాల్ ప్రధాని పీఠం అధిష్టించారు. తొలిసారిగా 2008 నుంచి 2009 వరకు, రెండోసారి 2016 నుంచి 2017 వరకు ప్రధానిగా ఉన్నారు.

మాజీ ప్రధాని, కమ్యూనిస్టు నాయకుడు కేపీ శర్మ ఓలీతో సహా మరో 5 సంకీర్ణ పార్టీలతో కలిసి ప్రచండ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. వీరి మధ్య ఒప్పందం కుదిరింది. రొటేషన్ ప్రకారం మొదటి రెండున్నరేండ్లు ప్రచండ ప్రధానిగా ఉండగా.. తదుపరి రెండున్నేండ్లు కేపీ శర్మ ఓలి మరోసారి ప్రధాని అవుతారన్నమాట. ఇప్పటి వరకు నేపాల్‌లో ప్రభుత్వం ఏర్పడినప్పుడల్లా ప్రధానమంత్రి తన మొదటి విదేశీ పర్యటన భారత్‌లోనే చేశారు.

అయితే, 2008లో రాచరికం ముగిసిన తర్వాత ప్రచండ ప్రధాని అయ్యాక ఆయన నేరుగా చైనాలో పర్యటించారు. ఈసారి ప్రభుత్వం ఏర్పాటుకు 5 నెలల ముందు జూలైలో ఆయన భారత్‌కు వచ్చారు. ప్రధానిని కలవలేకపోయిన ప్రచండ.. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో భేటీ అయ్యారు.

నేపాల్ ప్రధానిగా ప్రమాణం చేసిన ప్రచండను భారత్‌తోపాటు చైనా అభినందించింది. నేపాల్ ప్రధాని అయిన పుష్ప కమల్ దహాల్‌కు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలతో కూడిన సందేశం పంపారు. 'భారత్- నేపాల్ మధ్య ప్రత్యేకమైన సంబంధం ఉన్నది. లోతైన సాంస్కృతిక అనుబంధం ఉన్నది. రెండు దేశాల మధ్య సంబంధాలు ప్రజల మధ్య స్నేహపూర్వక సంబంధాలపై ఆధారపడి ఉన్నాయి. ఈ స్నేహాన్ని మరింత బలోపేతం చేయడానికి మీతో సన్నిహితంగా పనిచేయాలని నేను ఎదురుచూస్తున్నాను' అని ట్విట్టర్‌లో మోదీ తన సందేశాన్ని రాశారు. కాగా, నేపాల్‌లోని చైనా రాయబార కార్యాలయం ఇంగ్లిష్, నేపాలీ భాషల్లో ట్వీట్ చేసింది. నేపాల్ 44వ ప్రధానమంత్రిగా నియమితులైనందుకు ప్రచండకు అభినందనలు. పాక్ ప్రధాని షాబాజ్ షరీఫ్ కూడా ఆయనకు అభినందనలు తెలిపారు.

వాటిని కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించండి

-శివసేన చీఫ్ ఉద్ధవ్ థాకరే

ముంబై డిసెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: మహారాష్ట్ర-కర్ణాటక సరిహద్దు వివాదం రగులుతున్న నేపథ్యంలో ఇరు రాష్ట్రాల మధ్య ఉన్న వివాదాస్పద ప్రాంతాలను కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించాలి శివసేన చీఫ్ ఉద్ధవ్ థాకరే డిమాండ్ చేశారు. సోమవారంనాడు మహారాష్ట్ర విధాన మండలి లో థాకరే మాట్లాడుతూ, కర్ణాటకలోని ఒక్క అంగుళం భూమి కూడా తమకు అవసరం లేదని, తమ భూభాగం మాత్రమే తాము కోరుతున్నామని అన్నారు.

దీనిపై సుప్రీంకోర్టు ఒక నిర్ణయం తీసుకునేంత వరకూ, కర్ణాటకలో కలుపుకున్న మహారాష్ట్ర ప్రాంతాలను కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించాలని కేంద్రాన్ని కోరాలని సూచించారు. ఈ తీర్మానాన్ని ఇవాళే సభ ఆమోదించి కేంద్రానికి పంపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.వివాదాస్పద ప్రాంతాల్లోని ప్రజలంతా మరాఠీ మాట్లేడేవారని థాకరే చెబుతూ, భాషా ప్రాతిపదికగా రాష్ట్రాలు ఏర్పాటు జరిగేటప్పటికే సరిహద్దుల్లో మరాఠీ భాష వెళ్లునుకుందన్నారు. ఏళ్ల తరబడి ప్రజలు మరాఠా మాట్లాడుతూ అక్కడ నివసించే వారని చెప్పారు. సరిహద్దు ప్రాంతాల వివాదంపై అత్యున్నత న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చేంత వరకూ వివాదాస్పద ప్రాంతాలైన బెళగవి, కార్వార్, నిప్పని ప్రాంతాలను కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించాలనే డిమాండ్‌కు తాము మద్దతిస్తున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేపై విమర్శలు ఎక్కుపెడుతూ, సరిహద్దుల వివాదంపై కర్ణాటక ముఖ్యమంత్రి చాలా దూకుడుగా ఉంటే షిండే మాత్రం మౌనం పాటిస్తున్నారని థాకరే అన్నారు.

సెస్ ఎన్నికల ఫలితాలు బీజేపీకి ఒక గుణపాఠం : మంత్రి కేటీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 26:భారతీయ జనతా పార్టీ ఎన్ని కుయుక్తులు పన్నినా సెస్ ఎన్నికల్లో గెలువ లేకపోయిందని, మరోసారి తెలంగాణ ప్రజల తిరస్కారానికి గురైందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. సెస్ ఎన్నికల్లో అడ్డదారిన గెలిచేందుకు భారతీయ జనతా పార్టీ సాధారణ ఎన్నికల మాదిరి అన్ని ప్రయత్నాలను చేసిందన్నారు. అయితే బీజేపీ కుటిల ప్రయత్నాలను ప్రజలు నిర్ద్వంద్వంగా తిరస్కరించి, తమ ఓటు ద్వారా బుద్ధి చెప్పారని కేటీఆర్ పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ విద్యుత్ సంస్కరణల పేరుతో విద్యుత్ రంగాన్ని సంపూర్ణంగా ప్రవేటీకరించి, కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పే కుట్రలకు ఇది ఒక గుణపాఠంగా మారుతుందని తాను భావిస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు.

బీజేపీ విద్యుత్ సంస్కరణల పేరిట చేస్తున్న కుట్రలపై సాధారణ ప్రజలకు సైతం సంపూర్ణ అవగాహన ఉన్నదని, అందుకే సెస్ ఎన్నికల్లో ఆ పార్టీని తిరస్కరించినట్లు కేటీఆర్ పేర్కొన్నారు. సెస్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే మోటార్లకు మీటర్లు వస్తాయని, ఉచిత విద్యుత్ రద్దు అవుతుందన్నారు. సబ్సిడీ విద్యుత్ సౌకర్యం ఉండదని ప్రజలు భావించారని, అందుకే బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించారని కేటీఆర్ అన్నారు.

సెస్ ఎన్నికల్లో బీజేపీ గెలిచేందుకు భారీ ఎత్తున డబ్బులు వెదజల్లిందని, సాధారణ ఎన్నికల మాదిరి విచ్చలవిడిగా అన్ని రకాల అడ్డదారులు తొక్కిందని, అనేక ప్రలోభాలకు తెరలేపిందన్నారు. అయినప్పటికీ ప్రజలు టీఆర్ఎస్ పార్టీ వెంటే నిలిచి సంపూర్ణ మద్దతు ప్రకటించారన్నారు. సెస్ ఎన్నికల్లో బీజేపీ ఓటమి, తెలంగాణ రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో సైతం బీజేపీ పట్ల నెలకొని ఉన్న తీవ్రమైన వ్యతిరేకతకు, తిరస్కార భావానికి నిదర్శనమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీకి స్థానం లేదని, ఇదే విషయాన్ని స్పష్టం చేస్తూ, ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ప్రజలు అనేక ఎన్నికల్లో బీజేపీని తిరస్కరిస్తూ వస్తున్నారని కేటీఆర్ స్పష్టం చేశారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలకు కేటీఆర్ ధన్యవాదాలు..

సెస్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఘన విజయం కట్టబెట్టిన రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలకు కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వం పైన తెలంగాణ ప్రజలకు ఉన్న అపూర్వమైన నమ్మకానికి ఈ విజయం నిదర్శనం అన్నారు. తమ ప్రభుత్వం రైతన్నలు, నేతన్నలు, దళిత, గిరిజనులకు, కుల వృత్తులకు అందిస్తున్న విద్యుత్ సంక్షేమ కార్యక్రమాలకు వారిచ్చిన జనామోదం అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ ఎన్నికల విజయంతో బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం పైన, ప్రభుత్వం పైన మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ గెలుపుతో ఉప్పొంగిపోకుండా సెస్ పరిధిలో మరింత నాణ్యమైన విద్యుత్ సరఫరా, మౌలిక వసతుల కల్పన వంటి కార్యక్రమాలపైన దృష్టి పెడతామని కేటీఆర్ తెలిపారు.

భారీగా మౌలిక వసతుల కల్పన..

విద్యుత్ రంగంలో తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న సంక్షేమం, అభివృద్ధి అనే అంశాలతో కూడిన సంతులిత విధానానికి ప్రజల నుంచి దక్కిన ఆమోదంగా భావిస్తున్నామన్నారు. ఒక వైపు రైతులు, కుల వృత్తులకు, దళిత, గిరిజనులకు రాయితీలు ఇస్తూ, మరోవైపు అన్ని రంగాలకు నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. దీంతో పాటు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని భారీగా మౌలిక వసతుల కల్పన, విద్యుత్ ఉత్పత్తి వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్న తమ విధానాలను ప్రజలు బలపరిచారని ఈ సందర్భంగా కేటీఆర్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మరోసారి ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి కృషి చేసిన పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు నాయకులకు పార్టీ తరఫున కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు.

హైదరాబాద్‌లో రూ. 50 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం

హైదరాబాద్, డిసెంబర్ 26: హైదరాబాద్‌లో మరోసారి డ్రగ్స్ కలకలం సృష్టించాయి. రూ. 50 కోట్ల విలువైన 25 కిలోల డ్రగ్స్‌ను సీజ్ చేసినట్లు డీఆర్ఐ అధికారులు తెలిపారు. మెఫిడ్రిన్ తయారు చేసే 2 ల్యాబ్‌లను అధికారులు సీజ్ చేశారు. ఈ ల్యాబ్‌లను నిర్వహిస్తున్న ఏడుగురు వ్యక్తులను రెవెన్యూ ఇంటెలిజెన్స్ విభాగం అదుపులోకి తీసుకున్నది. ఈ నెల 21న హైదరాబాద్‌లో డీఆర్ఐ ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి.. ఈ ఏడుగురిని అరెస్టు చేశారు. వీరిని కోర్టులో ప్రవేశపెట్టి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

ఈ డ్రగ్స్ కేసులో ప్రధాన నిందితుడిని ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో డీఆర్ఐ అధికారులు పట్టుకున్నారు. రూ. 60 లక్షలతో పారిపోతుండగా అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఏడుగురిలో కొందరిపై గతంలోనే డ్రగ్స్ తయారీ కేసులు ఉన్నట్లు అధికారుల విచారణలో వెల్లడైంది. కొందరిపై హైదరాబాద్‌లో హత్య కేసులు, వడోదరలో దోపిడీ కేసులు ఉన్నట్లు పేర్కొన్నారు.

చరిత్రలో నేటినిజం



జాతి వివక్ష పోరాట యోధుడు డెస్మండ్ టుటు

(26 డిసెంబర్ నోబెల్ శాంతి పురస్కార గ్రహీత ఆర్చిబిషప్ 'డెస్మండ్ టుటు' ప్రథమ వర్ధంతి సందర్భంగా)

07 అక్టోబర్ 1931న క్లెర్క్స్‌డోర్ప్, దక్షిణ ఆఫ్రికాలోని నిరుపేద కుటుంబంలో 'డెస్మండ్ పిలో టుటు' జన్మించారు. జొహెనెస్‌బర్గ్ బంటు పాఠశాల, ప్రీటన్ బంటూ కళాశాలల్లో చదివి 1954లో దక్షిణ ఆఫ్రికా యూనివర్సిటీలో డిగ్రీ పొందారు. ఉపాధ్యాయుడిగా శిక్షణ పొందిన టుటు 1951-55 మధ్య కాలేజీలో బోధన వృత్తిని కూడా చేపట్టారు. 1062లో ఇంగ్లాండ్‌లోని లండన్ కింగ్స్ కాలేజీలో థియాలజీ విద్యను అభ్యసించారు. 1966లో దక్షిణ ఆఫ్రికాకు చేరిన టుటు 'ఫెడరల్ థియోలాజికల్ సెమినరీ'తో పాటు వివిధ విశ్వవిద్యాలయాల్లో బోధన చేశారు. 1972లో లండన్ 'థియోలాజికల్ ఎడ్యుకేషన్ ఫండ్' డైరెక్టర్‌గా, 1975లో ప్రథమ 'సెయింట్ మేరీ కాథెడ్రల్' డీన్‌గా, 'లెసోతో బిషప్'గా సేవలు అందించారు. 1978-85 మధ్య దక్షిణ ఆఫ్రికా చర్చిల కౌన్సిల్‌కు జనరల్ సెక్రటరీగా పని చేస్తూ జాతి వర్ణ వర్గ వివక్ష వ్యతిరేకంగా శ్వేత జాతి మైనారిటీ విరోధ శాంతియుత ఉద్యమాలతో నిరసన గళాన్ని పెంచుతూ తీవ్ర పోరాటం చేశారు. 1985లో బిషప్ ఆఫ్ జొహనెస్‌బర్గ్‌గా, 1986లో కేప్ టౌన్ ఆర్చ్‌బిషప్‌గా ఉన్నత బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, తొలిసారిగా మహిళా ప్రీస్ట్‌లను నియమించి ప్రేరణగా నిలిచారు. 1986లో 'ఆల్ ఆఫ్రికా కాన్ఫరెన్స్ ఆఫ్ చర్చెస్' అధ్యక్షుడిగా, 1990 తరువాత నెల్సన్ మండేలాతో చేయి కలిపి జాతి వివక్ష ఉద్యమాలను నడిపారు. 1994లో ఏర్పడిన మండేలా సంకీర్ణ ప్రభుత్వంలో 'ట్రుత్ అండ్ రికన్సిలియేషన్ కమిషన్' చైర్మన్‌గా మానవ హక్కుల ఉల్లంఘనల పట్ల న్యాయం అందించారు. డెస్మండ్ టుటు సేవలు 'గే రైట్స్', ఇజ్రాయిలీ-పాలస్టీనియన్ సంక్షోభం, ఇరాక్ వార్‌ను వ్యతిరేకించడం లాంటి అంతర్జాతీయ సమాజాభివృద్ధికి కూడా కృషి చేశారు. దాదాపు ఆరు దశాబ్ద కాలం ప్రజా జీవనం అనంతరం 2010లో ప్రజా పోరాటం నుంచి విరమించుకొని విరామం తీసుకున్నారు.

డెస్మండ్ టుటు నమ్మిన విలువలు:

ప్రజలందరికీ సమాన మానవ హక్కులు ఉండాలనే లక్ష్యంతో పోరాడుతూ జీవితాన్ని ధార పోశారు. దక్షిణాఫ్రికా పాస్‌పోర్ట్ నియమాలు రద్దు చేయాలని ఉద్యమించారు. అందరికీ ఒకే రకమైన విద్య పొందే హక్కు ఉంటుందని నమ్మి ప్రచారం చేశారు. దక్షిణాఫ్రికా అభాగ్యులను శ్వేత జాతి సమాజానికి అమానవీయ వ్యక్తిగత సేవలకు వినియోగించడాన్ని గట్టిగా వ్యతిరేకించారు. డెస్మండ్ టుటు అవిశ్రాంత పోరాటం ఫలితంగా నేడు 80 శాతం ఆఫ్రికన్‌లు పలు ఉన్నత స్థానాల్లో ఉండడం విశేషం.

డెస్మండ్ టుటు పురస్కారాలు:

అసాధారణ జీవనశైలితో టుటు సాధించిన విజయాలను గుర్తించిన అంతర్జాతీయ సమాజం పలు అత్యుత్తమ పురస్కారాలను ప్రదానం చేసింది. తన జీవితకాలంలో 100 వరకు గౌరవ పట్టాలు/డాక్టరేట్లు, నోబెల్ శాంతి బహుమతి-1984, గాంధీ పీస్ ప్రైజ్, హుమానిటేరియన్ ఆల్బర్ట్ స్వైజర్ ప్రైజ్, పీసెమ్ ఇన్ టెర్రిస్ ఆవార్డు-1987, అమెరికన్ గోల్డ్ ప్లేట్ ఆవార్డు-2003, టెంప్లెటాన్ ప్రైజ్-2013, ఆర్డర్ ఆఫ్ ది కంపేనియన్స్ ఆఫ్ హానర్-2015, వెనెరబుల్ ఆర్డర్ ఆఫ్ హానర్-2017, ఇల్లీనాయిస్‌లో 13 మే రోజున 'డెస్మండ్ టుటు డే' నిర్వహించడం లాంటి అనేక పురస్కారాలను పొందారు.

డెస్మండ్ టుటు రచనలు:

డెస్మండ్ టుటు రచనల్లో ప్రధానమైనవిగా ఏడు సెర్మన్స్ కలెక్షన్స్ ఉన్నాయి. టుటు ఇతర రచనల్లో వర్డ్స్ ఆఫ్ డెస్మండ్ టుటు, వర్షిప్పింగ్ చర్చ్ ఇన్ ఆఫ్రికా, క్రైయింగ్ ఇన్ ది వైల్డర్‌నెస్, హోప్ అండ్ సఫరింగ్, రేయిన్‌బో పీపుల్ ఆఫ్ గాడ్, గాడ్ హైజ్ ఏ డ్రీమ్, బుక్ ఆఫ్ ఫర్గివింగ్, ఎసెన్సియల్స్ ఆఫ్ టుటు, బుక్ ఆఫ్ జోయ్, ఆఫ్రికన్ ప్లేయర్‌బుక్, డెస్మండ్ అండ్ ది మీన్ వర్డ్, నో ఫ్యూచర్ విత్‌అవుట్ ఫర్గివ్‌నెస్ లాంటి అమూల్యమైన సాహిత్య రచనలు ఉన్నాయి.

బహుముఖీన ప్రతిభావంతుడు:

90వ ఏట 26 డిసెంబర్ 2021 రోజున డెస్మండ్ టుటు కాన్సర్ వ్యాధితో పోరాటంలో ఓడిపోయి తుది శ్వాస విడిచి విశ్వ మానవాళిని దుఃఖసాగరంలో ముంచారు. డెస్మండ్ టుటు జీవితకాలంలో ఆర్చిబిషప్‌గా, థియోలాజియన్‌గా, సంఘ సేవకుడిగా, పౌర హక్కుల పరిరక్షకుడిగా, ఉత్తమ ఉపాధ్యాయుడిగా, రచయితగా బహుముఖ ప్రజ్ఞను పరిచయం చేశారు. జాతి వివక్ష అణిచివేతలు, హింసలు, అన్యాయాలు, అసమానతలకు బద్ద విరోధిలా జీవితాంతం శ్రమించిన టుటు జీవితం నేటి యువతకు, నలుపు తెలుపు పౌరసమాజానికి ఆదర్శప్రాయం,అభినందనీయమ, అనుసరణీయం. పేదరిక కుటుంబంలో జన్మించిన టుటు జీవితంలో అసాధారణ అంకితభావం, కఠోర శ్రమ, పట్టుదలతో ఎదిగి, మానవ హక్కుల పక్షపాతి, అత్యుత్తమ మేధావి, అసమాన్య దేశభక్తుడిగా ప్రపంచానికి అనితరసాధ్య సేవలందించిన అజాతశత్రువు డెస్మండ్ టుటు జీవనగమనం మనకు దారి దీపం కావాలని, వారి ఆశయాలు మనకు మార్గనిర్దేశనం చేయాలని ఆశిద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

బీఆర్ఎస్ దేశంలో కీలక పాత్ర పోషించాలి : పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి

కరీంనగర్, డిసెంబర్ 26: భారత రాష్ట్ర సమితి దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో నిర్వహించిన గణపతి హోమంలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ ఫలాలు దేశ ప్రజలందరికీ అందాలనే ఉద్దేశంతో భారత రాష్ట్ర సమితి ఏర్పాటు చేశారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ లు ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆది గణపతిని వేడుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బిడ్డలను కట్టపై వదలి జలాశయంలో దూకిన దంపతులు..

ఆఅమరావతి: డిసెంబర్ 26: ఇద్దరు బిడ్డలను కట్టపై వదలి భార్యా భర్తలు జలాశయంలో దూకి ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన మైలవరం ప్రాజెక్ట్ వద్ద చోటు చేసుకుంది. కడప జిల్లా మైలవరం మండలం మైలవరం జలాశయంలో తల్లిదండ్రులిద్దరూ ఆత్మహత్య చేసుకోవడంతో చిన్నారులను చూసిన వారు కంటతడిపెట్టుకున్నారు. వేపరాల గ్రామానికి చెందిన గోవర్ధన్, భార్య వరలక్ష్మిగా గుర్తించారు. వీరిలో వరలక్ష్మి మృతదేహం లభ్యం మయ్యింది. గోవర్ధన్ మృత దేహం కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

మళ్లీ టీడీపీలోకి ఆదినారాయణరెడ్డి?

విజయవాడ డిసెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఏపీలో ఎన్నికలకు కేవలం ఏడాదికిపైగా మాత్రమే సమయం ఉండటంతో ఆదినారాయణరెడ్డి మళ్లీ టీడీపీలోకి రావడానికి ప్రయత్నాలు చేస్తున్నారని అంటున్నారు. ప్రస్తుతం జమ్మలమడుగులో టీడీపీకి అభ్యర్థి లేకుండా పోయారు. గతంలో రామసుబ్బారెడ్డి రూపంలో గట్టి అభ్యర్థి టీడీపీకి ఉండేవారు. అయితే రామసుబ్బారెడ్డి వైసీపీ తీర్థం తీసుకున్నారు. దీంతో ఆదినారాయణరెడ్డి రాకకు పెద్ద ఇబ్బందులు ఉండకపోవచ్చు. త్వరలోనే ఆదినారాయణరెడ్డి టీడీపీలో చేరొచ్చని టాక్ నడుస్తోంది.కడప జిల్లా రాజకీయాల్లోనే కాకుండా ఆంధ్రప్రదేశ్ లోనే కీలక నియోజకవర్గాల్లో ఒకటి.. జమ్మలమడుగు. ఫ్యాక్షన్ రాజకీయాలకు పెట్టింది పేరైన ఈ నియోజకవర్గం వచ్చే ఎన్నికల నేపథ్యంలో ఆసక్తి రేకెత్తిస్తోంది. ప్రస్తుతం జమ్మలమడుగు నుంచి వైసీపీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో సుధీర్ రెడ్డే పోటీ చేసే అవకాశం ఉంది.. లేదంటే ప్రస్తుతం కడప ఎంపీగా ఉన్న వైఎస్ అవినాష్ రెడ్డి పోటీ చేయొచ్చని అంటున్నారు.కాగా జమ్మలమడుగు నుంచి ఆదినారాయణరెడ్డి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2004 2009ల్లో కాంగ్రెస్ నుంచి గెలిచిన ఆదినారాయణరెడ్డి 2014లో వైసీపీ తరఫున గెలుపొందారు. ఆ తర్వాత పార్టీ ఫిరాయించి టీడీపీలో చేరారు. అంతేకాకుండా మంత్రిగానూ పని చేశారు.ఇక 2019లో టీడీపీ తరఫున కడప ఎంపీగా పోటీచేసిన ఆదినారాయణరెడ్డి ఎన్నికల్లో ఓడిపోయారు. ఆ ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించి అధికారంలోకి రావడంతో ఆదినారాయణరెడ్డి బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రస్తుతం బీజేపీ నేతగానే ఉన్నారు.అయితే రాయలసీమలో బీజేపీకి కనీస ఓటు బ్యాంకు కూడా లేకపోవడంతో ఆ పార్టీ తరఫున బరిలోకి దిగినా గెలుపొందడం కష్టమనే భావనలో ఆదినారాయణరెడ్డి ఉన్నట్టు టాక్. ఈ నేపథ్యంలో ఆయన మళ్లీ టీడీపీ వైపు చూస్తున్నారని వార్తలు వస్తున్నాయి. అందులోనూ ఈసారి జనసేన?టీడీపీ పొత్తు కుదిరే అవకాశం కూడా కనిపిస్తుండటంతో టీడీపీలోకి వస్తే సులువుగా గెలుపొందడం ఖాయమనే భావనలో ఆదినారాయణరెడ్డి ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది.ఏపీ సీఎం జగన్ చిన్నాన్న వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో మొదట ఆదినారాయణరెడ్డిపై ఆరోపణలు వచ్చాయి. వైసీపీ ఆయనపైనే ప్రధానంగా అభియోగాలు మోపింది. అయితే ఆది ఈ అభియోగాలను తీవ్రంగా ఖండించారు. తాను ఏ విచారణకైనా సిద్ధమని సవాల్ చేశారు. అంతేకాకుండా వైఎస్ వివేకా హత్యను కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారించాలని హైకోర్టులో పిటిషన్ కూడా దాఖలు చేశారు.కాగా 2014లో వైసీపీ తరఫున జమ్మలమడుగు నుంచి గెలిచిన ఆదినారాయణరెడ్డి తర్వాత పార్టీ ఫిరాయించి టీ డీపీలో చేరి మంత్రి అయ్యారు. ఈ నేపథ్యంలో వైసీపీ ప్రభుత్వం తనను లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉండటంతోనే బీజేపీలో చేరారని చెబుతున్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో తనకు వైసీపీ ప్రభుత్వం నుంచి రక్షణ లభిస్తుందనే ఒకే ఒక ఉద్దేశంతో బీజేపీలో చేరారని అప్పట్లోనే వార్తలు వచ్చాయి.

పీఎం కిసాన్‌కు ఈ-కేవైసీ తప్పనిసరి.. రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు

అమరావతి: డిసెంబర్ 26:ఈ నెలాఖరులోపు రైతులందరి ఈ-కేవైసీ పూర్తి చేయాలని రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ-కేవైసీ పూర్తి చేయని రైతులకు ఇకపై ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ పథకం వర్తింప చేయలేమని కూడా స్పష్టం చేసింది. పీఎం కిసాన్ కింద కేంద్ర ప్రభుత్వం రైతులకు ఏటా మూడు విడతలుగా రూ 6 వేల ఆర్థికసాయం అందిస్తోంది. ఈ పథకం దుర్వినయోగమవుతోందనీ, అర్హత లేని వారు కూడా లబ్ధి పొందుతున్నట్టు ఆరోపణలు వెల్లవెత్తుతుండటంతో ఈ-కేవైసీనీ కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి చేసింది. అంతేకాదు.. ఈ-కేవైసీని పూర్తి చేయని రైతులకు 13 వ విడత పీఎం కిసాన్ ఆర్థిక సహాయాన్ని నిలుపుదల చేస్తామని కూడా ప్రకటించింది.

ఈ నెలాఖరు లోపు ప్రక్రియ పూర్తి చేయాలని రాష్ట్రాలను ఆదేశించింది. ఏపీలో అధికారికంగా గుర్తించిన క్రియాశీలక రైతుల సంఖ్య 49,13,283 మంది ఉండగా వారిలో ఇప్పటివరకు 35,16,597 మంది ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేశారు. ఇంకా 13,96,686 మంది ఈ-కేవైసీ చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఈ-కేవైసీ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ-కేవైసీ ప్రక్రియ పురోగతిని ఏరోజుకారోజు పర్యవేక్షిస్తూ నెలాఖరులోపు నూటికి నూరు శాతం లక్ష్యం చేరుకోవాలన్నారు. రైతులు కూడా స్వచ్ఛంధంగా ఈ-కేవైసీ ప్రక్రియకు సహకరించాలని కోరారు.

ఉత్తమ్ కుమార్ రెడ్డి గీత దాటుతున్నారా?

హైదరాబాద్ డిసెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణ కాంగ్రెస్ లో ఏర్పడిన పంచాయితీ రోజరోజుకు ముదురుతోంది. సీనియర్లు వర్సెస్ జూనియర్లుగా విడిపోయిన తరువాత ఒకరిపై ఒకరు చేస్తున్న విమర్శలు తారాస్థాయికి చేరుతున్నాయి. మొన్నటి వరకు అంతో ఇంతో కలిసున్న కొందరు నాయకులు ఇప్పుడు మాటలతో యుద్ధం చేస్తున్నారు. తాజాగా టీ కాంగ్రెస్ లో మృదు స్వభావిగా పేరున్న ఉత్తమ్ కుమార్ రెడ్డిలోనూ అసహనం పెరిగినట్లు కనిపిస్తోంది.

ఇన్నాళ్లు పార్టీ నాయకులను సముదాయించిన ఆయన ఇప్పుడు పరుష వ్యాఖ్యలు చేస్తూ గీత దాటుతున్నట్లు తెలుస్తోంది. పీసీసీ చీఫ్ ను మార్చాలన్నట్లు ఆయన చేసిన వ్యాఖ్యలు కలకలం సృష్టిస్తున్నాయి. దీంతో ఈ వివాదం మరింత తారాస్థాయికి చేరే ప్రమాదం ఉందని పార్టీ శ్రేణులు ఆందోళన చెందుతున్నారు.ఆర్మీలో పనిచేసిన ఉత్తమ్ కుమార్ రెడ్డి నేరుగా కాంగ్రెస్ పార్టీలోకే వచ్చారు. అవకాశాలు చూసి పార్టీ మారే రాజకీయ నాయకుడు కాదు ఆయన. మొదటి నుంచి కాంగ్రెస్ లోనే ఉంటూ గాంధేయభావాలు కలిగిన వ్యక్తి. తాను నమ్ముకున్న కాంగ్రెస్ కోసం పనిచేస్తూ వచ్చిన పదవులకు న్యాయం చేస్తున్నారు. పీసీసీ చీఫ్ గా పనిచేసినంతకాలం ఆయనపై ఎన్నో విమర్శలు వచ్చినా వాటిని సున్నితంగా మాత్రమే ప్రతిస్పందించారు. అయితే టీ ఆర్ఎస్ ధాటికి కాంగ్రెస్ తట్టుకోకపోవడంతో స్వయంగా ఆయనే తన పదవికి రాజీనామా చేశారు.టీపీసీసీ చీఫ్ గా రేవంత్ రెడ్డిని నియమించినప్పుడు కూడా ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యతిరేకించలేదు. ఆయన కు సపోర్టుగా పలు సూచనలు చేశారు. ఇతరులు విమర్శలు చేసినా వారిని సముదాయించేవారు. కానీ ఇప్పుడు ఉత్తమ్ కుమార్ లో మరో కోణం కనిపిస్తోంది. పీసీసీ చీఫ్ కు కొత్త వ్యక్తి కావాలని ఆయన పట్టుబట్టడం మరింత ఆందోళన కలిగిస్తోంది.ఇప్పటికే కాంగ్రెస్లో ఓ వర్గంలో రేవంత్ రెడ్డిపై గుర్రుగా ఉంది. ఈ క్రమంలో పార్టీ వివాదాలను పరిష్కరించాల్సింది పోయి ఉత్తమ్ కుమార్ రెడ్డి వాళ్లు మరింది ఆజ్యం పోయడం క్వాడర్ ను అసంతృప్తికి గురిచేస్తోంది.టీ కాంగ్రెస్ లో ఏర్పడిన వివాదాన్ని పరిష్కరించాలని అధిష్టానం దిగ్విజయ్ సింగ్ ను పంపించింది. ఆయన ఇరు వర్గాలతో విడివిడిగా సమావేశాలు నిర్వహించి వారికి పలు సూచలను చేశారు. పార్టీలో అందరూ కలిసి ఉంటేనే అభివృద్ధి చెందుతుందని చిన్న చిన్న మనస్పర్థలతో పార్టీకి నష్టం తేవద్దని అన్నారు. అయితే ఓవరాల్ గా పీసీసీ చీఫ్ కు చురకలు అంటించారని అంటున్నాయి. అటు సీనియర్లు పార్టీకి నష్టం తేకుండా సముదాయించాలన్నట్లు చెప్పారు. ఆయన అలా చెప్పి అటు వెళ్లారో లేదో.. మళ్లీ పాత కథే మొదలైంది.అయితే ఈసారి పార్టీలో చిచ్చు చల్సార్చాల్సిన ఉత్తమ్ కుమార్ రెడ్డి లాంటి వాళ్లు ఇలా పరుష వ్యాఖ్యలు చేయడంతో మరింత ఆందోళనకు దారి తీస్తుందని ఆయనకు తెలియంది కాదు. అయినా ఆయన ఈ వ్యాఖ్యలు ఎందుకు చేశారో అర్థం కావడం లేదని పలువురు చర్చించుకుంటున్నారు. వివాద పరిష్కారానికి వచ్చిన దిగ్విజయ్ సింగ్ తో సీనియర్లు పీసీసీ చీఫ్ ను మార్చాలని పట్టుబట్టారు. అటు కాంగ్రెస్ ఇన్ చార్జి మాణిక్యం ఠాగూర్ ను కూడా తప్పించాలన్నారు.కానీ పీసీసీ చీఫ్ మార్చే అధికారం తనకు లేదన్నారు. అయితే సీనియర్లు మాత్రం అదే పట్టుతో పీసీసీ చీఫ్ పై ఆరోపణలు చేస్తుండడంతో ముందు ముందు ఎక్కడికి దారి తీస్తుందోనని చర్చించుకుంటున్నారు.

కోల్‌కతా ఎయిర్‌పోర్టులో ఇద్దరికి కరోనా.. జీనోమ్ సీక్వెన్సింగ్‌కు శాంపిల్స్

కోల్‌కతా:, డిసెంబర్ 26: చైనా, జపాన్, దక్షిణకొరియా దేశాల్లో విజృంభిస్తున్న కరోనా మహమ్మారి భారత్‌లోనూ డేంజర్ బెల్స్ మోగిస్తున్నది. ఆయా దేశాల్లో కలకలం రేపుతున్న ఒమిక్రాన్ బీఎఫ్.7 వేరియంటే భారత్‌లోనూ బయటపడింది. ఇటీవల గుజరాత్‌లో ఇద్దరిలో, ఒడిశాలో ఒకరిలో బీఎఫ్.7 ఒమిక్రాన్ వేరియంట్ ఉన్నట్లు పరీక్షల్లో తేలింది. దాంతో వారిని సెల్ఫ్ ఐసోలేషన్‌లో ఉంచారు.

దేశవ్యాప్తంగా హైఅలర్ట్ ప్రకటించి విదేశాల నుంచి వచ్చే దేశీ, విదేశీ ప్రయాణికులకు ఎయిర్‌పోర్టుల్లోనే కొవిడ్ పరీక్షలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం యూపీలో ఒకరికి కరోనా పాజిటివ్ వచ్చింది. ఇవాళ ఉదయం బీహార్‌లో నలుగురికి కొవిడ్ పాజిటివ్‌గా తేలింది. దాంతో వారిని ఐసోలేషన్‌లో పెట్టి, వారి శాంపిల్స్‌ను జీనోమ్ సీక్వెన్సింగ్‌కు పంపించారు.

తాజాగా కోల్‌కతా ఎయిర్‌పోర్టులో ఇద్దరు ప్రయాణికులకు కొవిడ్ పాజిటివ్‌గా తేలింది. వారిలో ఒకరు ఈ నెల 24న దుబాయ్ నుంచి భారత్‌కు వచ్చినట్లు అధికారులు తెలిపారు. మరో వ్యక్తి కౌలాలంపూర్ నుంచి వచ్చినట్లు వెల్లడించారు. ఇద్దరి శాంపిళ్లను జీనోమ్ సీక్వెన్సింగ్ కోసం పంపినట్లు ఎయిర్‌పోర్టు అధికారులు చెప్పారు.



తిరుమల శ్రీవారి సేవలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

తిరుపతి, డిసెంబర్ 26: కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి సోమవారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ ప్రారంభ దర్శన సమయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయం వద్దకు చేరుకున్న ఎమ్మెల్యేకి తితిదే ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలతో ఘనంగా సత్కరించారు.

దర్శనం అనంతరం ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు చెప్పారు. నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

మాజీ ప్రధాని వాజ్‌పేయికి నివాళులర్పించిన రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 26:కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ మాజీ ప్రధాని వాజ్‌పేయి సహా పలువురు ప్రముఖులకు ఘనంగా నివాళులర్పించారు. రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. యాత్ర న్యూఢిల్లీలో కొనసాగుతున్నది. ప్రస్తుతం ఆయన విరామంలో ఉన్నారు. వచ్చే నెల 3న యాత్ర తిరిగి ప్రారంభం కానున్నది. ఈ సందర్భంగా సోమవారం ఉదయం ఢిల్లీలోని శక్తిస్థల్‌లో ఉన్న మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి నివాళులు అర్పించారు.

అనంతరం వీర్ భూమిలోని రాజీవ్ గాంధీకి, శాంతివనంలోని దేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, రాజ్‌ఘాట్‌లోని జాతిపిత మహాత్మా గాంధీకి పుష్పాంజలి ఘటించారు. అటునుంచి విజాయ్ ఘాట్‌లోని మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి సమాధి వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. తర్వాత అటల్ స్మృతి స్థల్ వెళ్లిన రాహుల్.. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయికి నివాళులు అర్పించారు.

భారత్ జోడో యాత్ర చేపట్టిన రాహుల్ గాంధీ.. కన్యాకుమారి నుంచి జమ్మకశ్మీర్‌లో ముగిసేవరకు 3570 కిలోమీటర్ల ప్రయాణించనున్నారు. ఇందులో భాగంగా ఆయన 12 రాష్ట్రాల మీదుగా పాదయాత్ర నిర్వహిస్తున్నారు. ఇప్పటికే 3 వేల కిలోమీటర్లు నడిచారు. ప్రస్తుతం దేశరాజధాని ఢిల్లీకి చేరుకున్నది. అనంతరం ఉత్తరప్రదేశ్ మీదుగా యాత్రను కశ్మీర్ వరకు యాత్రను రాహుల్ కొనసాగించనున్నారు.

గంభీరావుపేట ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత..

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 26: (నేటినిజం ప్రతినిధి): గంభీరావుపేట ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. వేములవాడ సెస్ ఎన్నికల్లో గంభిరావుపేట మండలం కొత్తపల్లి గ్రామ బ్యాలెట్ బాక్స్ లు సీల్ లేకుండా ఉన్నాయని ఇండిపెండెంట్ అభ్యర్థి, బీజేపీ ఏజెంట్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. అధికార పార్టీ జులం నశించాలని కౌంటింగ్ కేంద్రం వద్ద రోడ్ పై బీజేపీ కౌంటింగ్ ఏజెంట్లు ఇండిపెండెంట్ అభ్యర్థి, ఏజెంట్లు ధర్నా చేశారు. దీంతో పోలీసులు రంగంలోకి దిగి అభ్యర్థులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు.

లీటరు పాలపై రూ.2 పెంచిన మదర్ డైయిరీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 26:పాల ధరలు మళ్లీ పెరిగాయి. మదర్ డైయిరీ సంస్థ లీటరు పాలపై రూ.2 పెంచింది. మంగళవారం నుంచి ఢిల్లీ మార్కెట్‌లో కొత్త రేట్లు అమలులోకి రానున్నాయి. ఈ ఏడాది అయిదోసారి మదర్ డైయిరీ సంస్థ పాల ధరలను పెంచింది. ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో మదర్ డైయిరీ అత్యధిక స్థాయిలో పాలను అమ్ముతోంది. ఆ నగరంలో రోజుకు సుమారు 30 లక్షల లీటర్ల పాలను సరఫరా చేస్తున్నారు. మదర్ డైయిరీ ఫుల్ క్రీమ్ లీటరు పాలు రూ.66కు అమ్మనున్నారు. టోన్డ్ మిల్క్ ధర ఇప్పుడు రూ.53కు రానున్నది.

టిటిడీ ఈ.ఓ ధర్మారెడ్డిన పరామర్శించిన.. సజ్జల..మంత్రి విశ్వరూప్

తిరుపతి, డిసెంబర్ 26:తిరుమల తిరుపతి దేవస్థానం ఈ.ఓ. ఏవి. ధర్మారెడ్డిని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పి.విశ్వరూప్, వైయస్ఆర్ సిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు.. కర్నూలు నగర మేయర్ బి.వై. రామయ్య, వైయస్ఆర్ సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు .. పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డిలు పరామర్శించారు. పుత్రవియోగంతో బాధపడుతున్న టిటిడి ఈఓ ఏవి.ధర్మారెడ్డిని సజ్జల రామకృష్ణ రెడ్డి పరామర్శించి ఓదార్చారు. సోమవారం జూపాడు బంగ్లా మండలం పారుమంచాల గ్రామంలో ఆయన స్వగృహానికి వెళ్లి .. ఆకస్మికంగా మరణించిన టిటిడి ఈ.ఓ. ఏవి.ధర్మారెడ్డి కుమారుడు చంద్రమౌళి రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం టిటిడి ఈఓ ఏవి.ధర్మారెడ్డిని ఆలింగనం చేసుకొని ఓదార్చారు.

బాక్సర్ నిఖత్ జరీన్‌ను అభినందించిన మంత్రి వేముల



నిజామాబాద్, డిసెంబర్ 26:: కామన్వెల్త్ గేమ్స్‌లో స్వర్ణం, ప్రపంచ చాంపియన్‌షిప్ టైటిల్ చేజిక్కించుకున్న నిజామాబాద్ బిడ్డ బాక్సర్ నిఖత్ జరీన్.. తాజాగా మధ్యప్రదేశ్ భోపాల్ లో జరిగిన 6వ జాతీయ ఎలైట్ మహిళల బాక్సింగ్ చాంపియన్‌షిప్ టైటిల్ నెగ్గడం పట్ల రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సోమవారం జరిగిన తుదిపోరులో రైల్వేస్ బాక్సర్ అనామికతో తలపడి ఏకపక్ష విజయం నమోదు చేసింది. 50 కేజీల మహిళల ఫైనల్ లో నిఖత్ 4-1తో రైల్వేస్ బాక్సర్ అనామికపై గెలుపొందింది. పోరు ఆరంభం నుంచే వరుస పంచ్‌లతో విరుచుకుపడిన నిఖత్‌కు, అనామిక కనీస పోటీనివ్వలేకపోయింది. నిజామాబాద్ గడ్డ కీర్తి ప్రతిష్టలు, తెలంగాణ రాష్ట్ర గౌరవాన్ని చిరస్థాయిలో నిలిచిపోయేలా తన ప్రతిభను కనబరుస్తున్న నిఖత్ జరీన్ కు మంత్రి వేముల అభినందనలు తెలిపారు. భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించి తెలంగాణ ఖ్యాతిని చాటాలని ఆకాంక్షించారు.

తెలుగు భాషను భావితరాలకు అందిద్దాం

హైదరాబాద్, డిసెంబర్ 26:సచివాలయం స్థాయిలో తెలుగు భాష అమలు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ అభిప్రాయపడ్డారు. తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో తెలుగు భాషోపాధ్యాయుల సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. మాతృభాషను కాపాడుకునేలా పాఠశాల స్థాయిలో విద్యాశాఖ ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహించుకుందామని ఉపాధ్యాయులకు తెలియజేశారు. భాషా పండితుల ప్రమోషన్ల కేసు చివరి దశకు చేరుకునే అవకాశం ఉందని తీర్పు కాపీ అందిన వెంటనే అమలు చేస్తామని ఆమె ప్రకటించారు.

తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి రమణాచారి మాట్లాడుతూ.. మాతృభాషను సుసంపన్నం చేసే భాధ్యత ఉపాధ్యాయులపై ఉందని గుర్తు చేశారు. సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ మాట్లాడుతూ.. ప్రజల జీవన విధానంలోనే మాతృభాష బతికిఉందన్నారు. అనంతరం సదస్సు చేసిన 18 తీర్మానాల కాపీని వాకాటి కరుణకు అందజేశారు. కార్యక్రమంలో అధికార భాషా సంఘం అధ్యక్షురాలు మంత్రి శ్రీదేవి, పరిషత్తు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, భాషావేత్త పారుపల్లి కోదండరామయ్య, ప్రముఖ రచయిత్రి డాక్టర్ ముదిగంటి సుజాతారెడ్డి, పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య, కోశాధికారి మంత్రి రామారావు, బైరోజు రాజశేఖర్ పాల్గొన్నారు.

కరోనా ఎఫెక్ట్.. 2023లో వర్క్ ఫ్రమ్ హోమ్..తప్పదా !

న్యూ డిల్లీ డిసెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);కరోనాను ప్రపంచం కోలుకుంటుందని అంతా భావిస్తున్న తరుణంలో చైనాలో వెలుగు చూస్తున్న కొత్త కేసులు మానవాళిని మరోసారి కలవరానికి గురిచేస్తోంది. గత కొన్ని రోజులుగా చైనాలో కరోనా కేసుల లక్షల్లో నమోదవుతుండటంతో పాటు మరణాలు కూడా భారీగా నమోదవుతున్నాయి. చైనా అధికారికంగా మృతుల సంఖ్య వెల్లడించనప్పటికీ శ్మశాన వాటికలన్నీ కరోనా మృత దేహాలతో నిండిపోయినట్లు తెలుస్తోంది.ఇక చైనాలోని ఆస్పత్రులన్నీ కరోనా రోగులతో నిండిపోయాయి. కొందరు రోగులకు బెడ్లు కూడా దొరకని దయనీయ పరిస్థితి చైనాలో దాపురించింది. గత 25 రోజుల్లో చైనాలో 25 కోట్ల మంది ప్రజలు ఒమ్రికాన్.. బిఎఫ్ 7 వైరస్ ల బారిన పడ్డారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. చైనాలో జీరో కోవిడ్ విధానం ఎత్తివేయడం.. కోవిడ్ వాక్సినేషన్ విషయంలో ప్రభుత్వం వ్యవహరించిన నిర్లక్ష్యమే ప్రస్తుత పరిస్థితికి కారణంగా కనిపిస్తోంది.ఈ నేపథ్యంలో చైనా చుట్టుపక్కల దేశాలు కరోనా విషయంలో అప్రమత్తం అవుతున్నాయి. ఆఫ్ఘనిస్తాన్.. భూటాన్.. పాకిస్తాన్.. కజకిస్తాన్.. రష్యా .. తజకిస్తాన్.. వియత్నంతో పాటుగా ఇండియా.. అమెరికా దేశాలు ప్రజలను అలర్ట్ చేశాయి. ప్రజలంతా మళ్లీ కరోనా నిబంధనలు పాటించాలని.. మాస్కులు ధరించాలని సూచనలు చేశాయి. అంతేకాకుండా వ్యాక్సిన్ డ్రైవ్ పై కేంద్ర.. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తున్నాయి.కరోనా పరిస్థితుల దృష్ట్యా బడా కంపెనీలన్నీ మళ్లీ వర్క్ ఫ్రం హోంపై ఆలోచనలు చేస్తున్నాయి. రెండేళ్ల క్రితం కరోనా కారణంగా కంపెనీలన్నీ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోం అలవాటు చేశాయి. దీంతో రెండేళ్లుగా వారంతా ఆ కల్చర్ కు బాగా అలవాటు పడిపోయారు. ఆ తర్వాత కరోనా తగ్గుముఖం పట్టడంతో అన్ని కంపెనీలు ఉద్యోగులను తిరిగి ఆఫీస్ నుంచి పనులు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో అయిష్టంగానే ఉద్యోగులంతా తిరిగి కార్యాలయాల నుంచి పనులు చేస్తున్నారు.ఇప్పుడిప్పుడే మళ్లీ ఈ వ్యవస్థ గాడిలో పడుతున్న సమయంలో చైనాలో కరోనా కేసులు అందరినీ భయాందోళనకు గురిచేస్తున్నాయి. కరోనాపై కేంద్ర.. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను అలర్ట్ చేస్తున్న నేపథ్యంలో కంపెనీలు సైతం ఉద్యోగులకు తిరిగి వర్క్ ఫ్రం హోం ఆఫర్ ను ఇచ్చేందుకు రెడీ అవుతున్నాయి. భారత్ లోనూ కంపెనీలన్నీ వర్క్ ఫ్రమ్ హోం.. హైబ్రిడ్ మోడల్ లో పని చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.భారత్ లోని ఫ్లిప్కార్ట్.. మారికో.. ఎల్ అండ్ టీ మైండ్ ట్రీ.. టాటా స్టీల్.. బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ కంపెనీలతో పాటు పలు దిగ్గజ కంపెనీలన్నీ కొత్త ఏడాదిలో ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్.. లేదా హైబ్రిడ్ మోడల్ ను ఆఫర్ చేస్తున్నాయి. ఇకపై ఉద్యోగుల ఆఫీసుకు రావాల్సిన అవసరం లేదని.. వర్క్ ఫ్రం హోం పని చేసుకోవచ్చని చెబుతున్నాయి. ఈ సదుపాయంతో ఉద్యోగులకు ఆఫీస్ వర్క్ తో పాటు పర్సనల్ లైఫ్ ని బ్యాలెన్స్ చేసుకోవచ్చని అవకాశం లభిస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

త్వరలోనే డబుల్ డెక్కర్ బస్సులు.. ప్రయోగాత్మకంగా గ్రేటర్ హైదరాబాద్‌లో

హైదరాబాద్, డిసెంబర్ 26:పయాణికులకు వేగంగా సౌకర్యవంతమైన సేవలను అందించేందుకు టీఎస్ ఆర్టీసీ చర్యలు చేపడుతోంది. రవాణా రంగంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటూ వినూత్న పద్ధతుల ద్వారా ప్రయాణికులకు చేరువ అవుతోంది. ప్రయాణికుల ఆక్యుపెన్సీ పెంచడమే లక్ష్యంగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నది. ఇందులో భాగంగా ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉండే విధంగా అధునాతన టెక్నాలజీతో కూడిన సూపర్ లగ్జరీ బస్సులను ప్రారంభించిన టీఎస్ ఆర్టీసీ మరో కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రయోగాత్మకంగా 10 డబుల్ డెక్కర్ బస్సులను ప్రారంభించనుంది.

ఈ ప్రయోగం విజయవంతమైతే రాష్ట్రంలోని పలు ముఖ్యమైన పట్టణాలకు విస్తరించాలని యోచిస్తోంది. రెండు దశాబ్దాల కిందటి వరకు హైదరాబాద్ నగరంలో రవాణా రంగంలో డబుల్ డెక్కర్ బస్సులు కీలక పాత్ర పోషించాయి. అప్పట్లోనే నగరవాసుల రద్దీని తట్టుకునేందుకు ప్రధాన రూట్లలో ఆర్టీసీ డబుల్ డెక్కర్ బస్సులను నడిపింది. ఈ బస్సులు విశేష ఆదరణ పొందాయి. అయితే, వేగంగా హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందడం, అంతకు మించిన వేగంతో జనాభా వృద్ధి చెందింది.

దీనికి తోడుగా రోడ్ల విస్తరణ జరగకపోవడం, మెట్రో రైల్ సేవలు అందుబాటులోకి రావడం వంటి పలు కారణాలతో డబుల్ డెక్కర్ సేవలకు ఆర్టీసీ మంగళం పాడింది. అయితే, కొద్ది నెలల క్రితం ఓ నెజిటన్ హైదరాబాద్‌లో డబుల్ డెక్కర్ బస్సులను తిరిగి ప్రారంభించే అంశంపై ఆలోచించాలని ట్విట్టర్ ద్వారా మంత్రి కేటీఆర్‌కు విజ్ఞప్తి చేశారు.

దీనికి స్పందించిన మంత్రి కేటీఆర్ ఈ విషయాన్ని పరిశీలించాలని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కి రీ ట్వీట్ చేయడంతో నగరంలో డబుల్ డెక్కర్ బస్సులను తిరిగి ప్రారంభించే అంశం మరోసారి తెరపైకి వచ్చింది. ఆ తరువాత టీఎస్ ఆర్టీసీ అధికారులు హైదరాబాద్ నగరంలో డబుల్ డెక్కర్ బస్సులను తిరిగి ప్రారంభించే అంశంపై సర్వేలు నిర్వహించారు. ప్రయోగాత్మకంగా హైదరాబాద్‌లో 10 డబుల్ డెక్కర్ బస్సులను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకు రావాలని నిర్ణయించారు. గతంలో డబుల్ డెక్కర్ బస్సులు నడిచిన రూట్లలో తిరిగి ప్రారంభిస్తే ఎలా ఉంటుందనే విషయంపై దృష్టి సారించారు.

ప్రధానంగా డబుల్ డెక్కర్ బస్సులు సాఫీగా సాగడానికి విశాలమైన రోడ్లు ఉన్న ప్రాంతాలతో పాటు ప్రయాణికుల రద్దీ అధికంగా ఉండే రూట్లలో డబుల్ డెక్కర్ బస్సులు నడుపనున్నారు. కాగా, త్వరలో ప్రయోగాత్మకంగా 10 డబుల్ డెక్కర్ బస్సులను అందుబాటులోకి తీసుకు రానున్న విషయాన్ని టీఎస్ ఆర్టీసీ ఎండి సజ్జన్నార్ స్వయంగా ప్రకటించారు. ఈ ప్రయోగం విజయవంతమైతే రాష్ట్రంలోని ప్రధాన పట్టణాలైన వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం వంటి పట్టణాలలో సైతం డబుల్ డెక్కర్ బస్సులను నడిపే ఆలోచనలో ఉన్నట్టు టీఎస్ ఆర్టీసీ అధికారులు పేర్కొంటున్నారు.

పార్టీ అభివృద్ధికి కలిసికట్టుగా ముందుకు సాగుదాం : మంత్రి జయరాం

అమరావతి: డిసెంబర్ 26: పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా పని చేయాలని రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని హోలగుంద మండలం గజ్జహల్లి గ్రామమునందు సర్పంచ్ నాగమ్మ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే నూతన సచివాలయ కార్యాలయాన్ని ఆర్బికే, చెత్త సేకరణ తదితర వాటిని ప్రారంభించారు. గ్రామానికి దాదాపు 12 కోట్లు ఇప్పటివరకు అందజేసినట్లు తెలిపారు. ఆలూరు నియోజకవర్గం అబ్జర్వర్ మలికి వెంకటరెడ్డి, నియోజకవర్గ ఇన్ చార్జి నారాయణస్వామి, వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

చివరి ఆయకట్టుకూ సాగు నీరు

మహబూబ్‌నగర్, డిసెంబర్ 26:కోయిల్‌సాగర్ ప్రాజెక్టు చివరి ఆయకట్టుకూ సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి భరోసా ఇచ్చారు. యాసంగి సీజన్‌కు సాగునీటిని విడుదల చేస్తున్నామని, రైతులు ఆందోళన చెందొద్దన్నారు. ఆదివారం మండలంలోని కోయిల్‌సాగర్ ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల నుంచి ఎమ్మెల్యేలు నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు ఎడమ కాల్వ దేవరకద్ర నియెజకవర్గ పరిధిలోకి వస్తే.. కుడి కాల్వ నారాయణపేట నియోజకవర్గ పరిధిలోకి వస్తుండడంతో జలాలకు పూజలు చేసి ఎమ్మెల్యేలు తూము గేట్లను తెరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ గతేడాది ప్రాజెక్టులో నీళ్లున్నా కాల్వల ఆధునీకరణ పనులు చేపట్టకపోవడంతో నీటి విడుదల కొనసాగలేదన్నారు. సీఎం కేసీఆర్ ముందు చూపుతో ప్రాజెక్టులో ప్రస్తుతం 32 అడుగుల నీరు ఉన్నదన్నారు. ఈసారి డిసెంబర్ చివరి వారంలోనే పూర్తిస్థాయి నీటిమట్టం ఉండడంతో ఆయకట్టుకు ముందుగానే నీటిని విడుదల చేశామని చెప్పారు. సాగునీటి రాకతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ యాసంగిలో 12 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిందచేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఆయా గ్రామాలకు చెందిన రైతులు సాగునీటిని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఎడమ కాలువ కింద 3 వేల ఎకరాలు, కుడి కాలువ కింద 9 వేల ఎకరాలకు తొలి విడుతగా నీటిని అందిస్తామన్నారు. కోయిల్‌సాగర్ ప్రాజెక్టుకు ఉమ్మడి రాష్ట్రంలో నయాపైసా ఖర్చు చేయలేదని, సీఎం కేసీఆర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లగా.. కాల్వల ఆధునీకరణకు రూ.70 కోట్లు విడుదల చేశారని తెలిపారు. పనులు పూర్తి చేయడంతో చివరి ఆయకట్టు వరకు నీటిని అందించే అవకాశం ఏర్పడిందన్నారు. జూరాల డ్యాం నుంచి నీటిని మళ్లించి పూర్తిస్థాయిలో నీటిని నిల్వ ఉంచినట్లు తెలిపారు. వాగులపై చెక్‌డ్యాంలు నిర్మించడంతో భూగర్భ జలాలు గణనీయంగా పెరిగాయన్నారు. గతేడాది 25 వేల ఎకరాల్లో వరి సాగైతే ఈసారి 99 వేల ఎకరాల్లో పండించినట్లు తెలిపారు. యాసంగిలోనూ బ్రహ్మాండంగా సాగు కానున్నదన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఉచితంగా నిరంతర విద్యుత్, పెట్టుబడి సాయం, రైతు బీమా, రైతు సంక్షేమ పథకాలతో వ్యవసాయం పెరిగిందన్నారు. నారాయణపేట జిల్లా చుట్టూ కర్ణాటక రాష్ట్రంలో అమలు కాని పథకాలు కేసీఆర్ విజన్ వల్ల తెలంగాణలో అర్హులకు అందుతున్నాయని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తున్నదని, ప్రజలు గమనించాలని సూచించారు. తెలంగాణపై కేంద్రం ఆరోపణలు మాని రైతు సంక్షేమానికి సహకరించాలన్నారు. లేకుంటే రాబోయే ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఇరిగేషన్ ఈఈ ప్రతాప్‌సింగ్ మాట్లాడుతూ విడుతల వారీగా నీటిని అందిస్తామన్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 2.2 టీఎంసీలు నిల్వ ఉన్నాయని, జూన్ వరకు నీళ్లు అందుబాటులో ఉంటాయన్నారు.

సరదాగా చేపలు పట్టిన ఎమ్మెల్యేలు

కోయిల్‌సాగర్ ప్రాజెక్టు నుంచి కాల్వలకు నీటిని విడుదల చేయడానికి వచ్చిన ఎమ్మెల్యే ఆల, రాజేందర్‌రెడ్డి సరదాగా చేపలు పట్టారు. కొందరు చేపలు పడుతుండడంతో వారితో కలిసి ఎమ్మెల్యేలు గాలాలు వేశారు. ఎమ్మెల్యే ఆల గాలానికి చేప పడటంతో సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రమాదేవి, ఈఈ ప్రతాప్‌సింగ్, ఏఈ చందు, నాయకులు శ్రీకాంత్‌యాదవ్, జెట్టి నర్సింహారెడ్డి, కొండారెడ్డి, వెంకటేశ్, శ్రీనివాస్‌రెడ్డి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్రాల్లో రాజకీయంగా దూకుడు పెంచిన బీఆర్ ఎస్ టీడీపీ పార్టీలు

హైదరాబాద్ డిసెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయాలు కూడా సంక్రాంతికి నెల రోజుల ముందే భారీ ఎత్తున భోగిమంటలను తలపిస్తున్నాయి. నా నోట్లో నువ్వు వేలు పెడితే.. నీ కంట్లో నేను వేలు పెడతా! అన్నట్టుగా రెండు తెలుగు రాష్ట్రాలకుచెందిన బీఆర్ ఎస్ టీడీపీ పార్టీలు రాజకీయంగా దూకుడు పెంచాయి. ముఖ్యంగా టీడీపీఅధినేత చంద్రబాబు దాదాపు తెలంగాణలో పార్టీని మరిచిపోయారని.. పార్టీని వదిలేశారని అందరూ అనుకున్నారు.అయితే.. ఇలాంటి కీలకసమయంలో.. అనూహ్యంగా చంద్రబాబు తెలంగాణలో ఎంట్రీ ఇచ్చారు. ఉమ్మడి ఖమ్మంలో సభ పెట్టారు. ఇది సూపర్ హిట్ అయిందని.. టీడీపీ నేతలు ప్రచారం చేసుకున్నారు. ఇదే సమయంలో చంద్రబాబు ఫుల్ వాపసీ మంత్రాన్ని పఠించారు. నాయకులు తిరిగి రావాలన్నారు. తెలంగాణను తానే నిర్మించానని చెప్పారు. ఈ పరిణామాలు సహజంగానే.. బీఆర్ ఎస్కు ఇబ్బందిగా మారాయి.ఎందుకంటే.. టీడీపీ వస్తే.. సెటిలర్ల ఓట్లు గంపగుత్తగా బీఆర్ ఎస్ నుంచి జారిపోయే ప్రమాదం ఉంది. దీంతో టీడీపీ ఎలా వస్తుందని అనడం మానేసిన నాయకుడు.. టీడీపీకి వెన్నుపోటు పొడిచారని.. నందమూరి కుటుంబాన్ని ఎందుకు రానివ్వడం లేదని.. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ వ్యాఖ్యానించారు.మరోవైపు.. బీఆర్ ఎస్ ఏపీలోకి అడుగులు వేసేందుకు రెడీ అయింది. త్వరలోనే ఏపీలో 5 రోజులు పాటు మహాసభలు కూడా పెట్టాలని నిర్ణయించుకుంది.ఈ నేపథ్యంలో బీఆర్ ఎస్ ఏపీకి వస్తే.. తమ ఓటు బ్యాంకుకు నష్టం జరుగుతుందనే బెంగ సహజంగానే టీడీపీకి ఉంది. ఈ పరిణామాలు ఇలా.. ఉంటే.. బీజేపీ తెలంగాణలో ఆందోళన వ్యక్తం చేస్తోంది. వ్యతిరేక ఓటు బ్యాంకును చీల్చేందుకు.. చంద్రబాబు వస్తున్నారని కొందరు అంటుంటే.. బీఆర్ ఎస్ నేతలు మాత్రం బీజేపీ ప్లాన్ ప్రకారమే చంద్రబాబు వస్తున్నారని చెబుతున్నారు.మొత్తంగా చూస్తే.. ఇటు చంద్రబాబు.. అటు కేసీఆర్ల రాజకీయం రెండు రాష్ట్రాల్లో ఆసక్తిగా మారింది. చివరకు ఏం జరుగుతుందో చూడాలి.

భారత రాజ్యాంగంపై దాడి జరుగుతుంది : ప్రొఫెసర్ నాగేశ్వర్

హైదరాబాద్, డిసెంబర్ 26:భారత రాజ్యాంగంపై దాడి జరుగుతుందని మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ నాగేశ్వర్ ధ్వజమెత్తారు. ఇవాళ దేశాన్ని పాలిస్తున్న వారు.. హిందీ కంపల్సరీ మాట్లాడాలని అనడం సరికాదు. కేంద్ర ప్రభుత్వం అన్న పదాన్ని కూడా నిషేధించాలి. యూనియన్ ప్రభుత్వం అని పిలవాలని సూచించారు. రాష్ట్రాల జాబితాలో ఉన్న అంశాల మీద చట్టాలు చేసి.. రాష్ట్రాల మీద రుద్దుతుందని దుయ్యబట్టారు.

గవర్నర్ వ్యవస్థకు అధికారాలు లేవు.. బాధ్యతలు లేవన్నారు. మన గవర్నర్స్ రాజ్‌భవన్‌లో రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలు ఎన్నుకున్నది తెలంగాణ ప్రభుత్వాన్ని.. గవర్నర్‌ను కాదని స్పష్టం చేశారు. బహిరంగంగా గవర్నర్ వ్యవస్థ రాష్ట్ర ప్రభుత్వాల మీద దాడి చేస్తుందని ధ్వజమెత్తారు. కేంద్రం రాష్ట్రాలకు 41 శాతం నిధులు ఇస్తున్నామని చెబుతుంది.. ఇది పచ్చి అబద్ధం అని స్పష్టం చేశారు. కేవలం 21 శాతం నిధులు ఇస్తుందని తెలిపారు.

2011 జనాభా లెక్కలు తీసుకోని.. నియోజకవర్గాల పునర్విభజన చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుంది. దీని వల్ల దక్షిణాది రాష్ట్రాలకు సీట్లు తగ్గుతాయి.. ఉత్తరాది రాష్ట్రాలకు సీట్లు పెరుగుతాయి. తద్వారా కేంద్రంలోకి మళ్లీ ఉత్తరాది వారే అధికారంలోకి వస్తారని తెలిపారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కుల పై దాడి జరుగుతుంది.. ఇది మంచిది కాదని నాగేశ్వర్ పేర్కొన్నారు.

శ్రీశైలం భ్రమరాంబికా మల్లికార్జునస్వామిని దర్శించుకున్న.. ద్రౌపది ముర్ము

హైదరాబాద్, డిసెంబర్ 26:శ్రీశైలం చేరుకున్నారు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. హైదరాబాద్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో ఆమె సున్నిపెంట సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరుకున్నారు. హెలిప్యాడ్ వద్ద ద్రౌపది ముర్ముకు తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, ఏపీ దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, వైసీపీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి తదితరులు స్వాగతం పలికారు. అనంతరం ముర్ము రోడ్డు మార్గంలో శ్రీశైలం తరలి వెళ్లారు.

అక్కడ సాక్షి గణపతి ఆలయంలో పూజలు నిర్వహించి, భ్రమరాంబిక అతిథి గృహానికి చేరుకున్నారు. కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్న అనంతరం? శ్రీశైలం భ్రమరాంబికా మల్లికార్జునస్వామి ఆలయానికి వెళ్లారు. అక్కడ వేదపండితులు, అధికారులు రాష్ట్రపతికి సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభ స్వాగతం పలికారు. స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించిన ద్రౌపది ముర్ము, భ్రమరాంబిక అమ్మవారికి కుంకుమార్చన చేశారు. ప్రత్యేక పూజల అనంతరం శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని దర్శించారు. ముర్ము తన పర్యటనలో భాగంగా 'ప్రసాద్' పథకంలో భాగంగా శ్రీశైలంలో రూ.43.08 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు.

నాలుగు రోజుల నష్టాలకు బ్రేక్.. రూ.5.79 లక్షల కోట్లు పెరిగిన ఇన్వెస్టర్ల సంపద!

న్యూఢిల్లీ, డిసెంబర్ 26: దేశీయ స్టాక్ మార్కెట్లలో నాలుగు రోజుల నష్టానికి తెర పడింది. సోమవారం మార్కెట్‌లో ఈక్విటీలు సుమారు ఒకశాతం పుంజుకున్నాయి. ఫార్మా, హెల్త్‌కేర్ మినహా అన్ని సెక్టార్ల స్టాక్స్‌కు కొనుగోళ్ల మద్దతు లభించింది. మరోవైపు గత నాలుగు రోజుల్లో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ)లోని లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.5.79 లక్షల కోట్లు పెరిగి రూ.277.91 లక్షల కోట్లకు చేరుకున్నది. బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్ 721 పాయింట్ల లబ్ధితో 60,566 మార్క్‌కు చేరింది. మరోవైపు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ-50.. 18 వేల మార్క్‌ను దాటింది.

బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్‌లో ఎస్బీఐ, ఇండస్ ఇండ్ బ్యాంక్ 4.17, బజాజ్ ఫిన్‌సర్వ్ 2.53, టాటా స్టీల్ 2.69, ఐటీసీ, యాక్సిస్ బ్యాంక్ 2.44 శాతం లాభ పడ్డాయి. హెచ్డీఎఫ్‌సీ బ్యాంక్ 1.99 శాతం, ఆల్ట్రాటెక్ సిమెంట్ 2.38, ఎన్టీపీసీ 1.63, టాటా మోటార్స్ 1.70, ఐసీఐసీఐ బ్యాంక్ 1.63 శాతం పుంజుకున్నాయి.

మరోవైపు నెస్లే 1.17 శాతం, కొటక్ మహీంద్రా బ్యాంక్ 0.46, భారతీ ఎయిర్‌టెల్ 0.29, హెచ్‌సీఎల్ టెక్ 0.11, హెచ్‌యూఎల్ 0.14, సన్ ఫార్మా 0.15 శాతం నష్టాలతో ముగిశాయి. నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ 7.29 శాతం, నిఫ్టీ మీడియా 2.85 శాతం లబ్ధిపొందాయి. ఆటో, రియాల్టీ, ఫైనాన్సియల్స్, ఐటీ, ఎఫ్ఎంసీజీ, మెటల్ స్టాక్స్ కూడా పైపైకి దూసుకెళ్లాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ 2.32, స్మాల్ క్యాప్ 3.52 శాతం లాభాలతో ముగిశాయి.

అంతకుముందు ఆసియా మార్కెట్లలో చైనా షాంఘై కంపోజిట్ 0.65 శాతం, జపాన్ నిక్కీ-225..0.66 శాతం, దక్షిణ కొరియా కాస్పీ 0.15 శాతం లాభ పడ్డాయి. మరోవైపు, సోమవారం ఫారెక్స్ మార్కెట్‌లో అమెరికా డాలర్‌పై రూపాయి స్వల్పంగా పుంజుకున్నది. ట్రేడింగ్ ముగిసే సమయానికి డాలర్‌పై రూపాయి విలువ రూ.82.65 వద్ద ముగిసింది

జపాన్‌లో మంచు తుఫాన్ బీభత్సం.. 14 మంది దుర్మరణం

టోక్యో, డిసెంబర్ 26:జపాన్‌లో ఇప్పటికే కరోనా మహమ్మారి విజృంభిస్తుండగా.. ఇప్పుడు దానికి మంచు తుఫాన్ తోడైంది. రోజూ వేల సంఖ్యలో కొత్త కొవిడ్ కేసులు నమోదవుతుండటంతో ఆస్పత్రులన్నీ కరోనా రోగులతో నిండిపోతున్నాయి. అధికారం యంత్రాంగం కరోనా కట్టడి కోసం బిజీబిజీగా పనిచేస్తున్నది. ఇంతలోనే అక్కడ మంచు తుఫాన్ దాపురించింది.

ఈ నెల 17 నుంచి జపాన్‌లోని వివిధ ప్రాంతాల్లో భారీగా మంచు తుఫాన్ కురుస్తున్నది. దాంతో చలి తీవ్రంగా పెరిగిపోయి జనం గడగడ వణికిపోతున్నారు. తీవ్రమైన మంచు తుఫాన్ ధాటికి జనం ఇళ్ల నుంచి కాలు బయట పెట్టలేకపోతున్నారు. హీటర్‌లు వేసుకుని ఇండ్లలోనే ఉంటున్నారు. చలికి తట్టుకోలేక తాజాగా 14 మంది ప్రాణాలు కోల్పోయారు. వివిధ ప్రాంతాల్లో మరో 87 మంది గాయపడ్డారు.

తైవాన్‌పై 71 యుద్ధ విమానాలతో చైనా బలప్రదర్శన

తైపి, డిసెంబర్ 26:తైవాన్‌పై చైనా బలప్రదర్శన కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో సుమారు 71 యుద్ధ విమానాలతో చైనా సైనిక సత్తా చాటింది. ఏడు భారీ నౌకలను కూడా తైవాన్ దిశగా చైనా మళ్లించినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని తైవాన్ రక్షణ మంత్రిత్వశాఖ పేర్కొన్నది. అమెరికా రక్షణ బిల్లులో తైవాన్‌కు కొన్ని కేటాయింపులు చేసిన నేపథ్యంలో ఆ దేశంపై చైనా ఆగ్రహంగా ఉంది. తైవాన్‌పై చైనా సైనిక వేధింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

తైవాన్ తమ భూభాగమే అని చైనా వాదిస్తున్న విషయం తెలిసిందే. తైవాన్ జల సంధి వరకు సుమారు 47 చైనా రక్షణశాఖ విమానాలు వచ్చినట్లు తైవాన్ రక్షణశాఖ తెలిపింది. జే-16 ఫైటర్ జెట్స్ 18, జే-1 ఫైటర్ విమానాలు 11, ఆరు సుఖోయ్-30 ఫైటర్ విమానాలతో పాటు డ్రోన్లను కూడా తైవాన్‌పైకి చైనా పంపినట్లు అంచనా వేస్తున్నారు.

వచ్చే ఏడాది త్రిపుర అసెంబ్లీ ఎన్నికలు.. రథయాత్రని చేపట్టనున్న బిజెపి

హైదరాబాద్, డిసెంబర్ 26:ప్రధాన పార్టీలు త్రిపుర అసెంబ్లీ ఎన్నికలపై ఫోకస్ చేశాయి. దీనిలో భాగంగానే అసెంబ్లీ ఎన్నికలు జరగడానికి ఒక నెల ముందు రాష్ట్రంలో ప్రజల దగ్గరకు వెళ్లడానికి రథయాత్రను చేపట్టనున్నట్టు బీజేపీ వర్గాలు వెల్లడించాయి. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు జరుగుతున్నాయట. త్రిపురలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జనవరి మొదటి నుండి రాష్ట్రవ్యాప్తంగా రథయాత్ర నిర్వహించనుందని, వచ్చే ఏడాది ప్రారంభంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు కాషాయ పార్టీ సిద్ధమవుతుందని పార్టీ నాయకుడు సోమవారం వెల్లడించారు. బీజేపీ రాష్ట్ర వ్యాప్త రథయాత్ర సన్నాహాలను పర్యవేక్షించేందుకు సమాచార, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి సుశాంత చౌదరి నేతృత్వంలో త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

60 మంది సభ్యుల త్రిపుర అసెంబ్లీకి వచ్చే ఏడాది (2023) ఫిబ్రవరిలో ఎన్నికలు జరగాల్సి ఉంది. ఉత్తర త్రిపుర జిల్లా నుంచి ఒక యాత్ర, దక్షిణ త్రిపుర జిల్లా నుంచి మరో యాత్ర బయలుదేరుతుందని బీజేపీ మీడియా ఇన్‌ఛార్జ్ సునీత్ సర్కార్ తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజల ఆశీస్సులు పొందడమే యాత్ర లక్ష్యమని పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి సుబర్త చక్రవర్తి తెలిపారు. ప్రజలు తమ ప్రాథమిక అవసరాలను తీర్చిన పార్టీకి సంఘీభావం తెలిపేందుకు 'రథయాత్ర'లో చేరతారని మేం నమ్ముతున్నాం అని ఆయన అన్నారు. ఎన్నికల ముందు ఈశాన్య రాష్ట్రంలో తొలిసారిగా రాజకీయ పార్టీ ఇలాంటి యాత్రను నిర్వహించనుందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో, బీజేపీ అనేక రోడ్ షోలు నిర్వహించింది, వాటికి అనేక మంది కేంద్ర మంత్రులు నాయకత్వం వహించారు. ఈ రోడ్ షోలు ఎన్నిల్లో బీజేపీ మెరుగైన ఫలితాలు రాబట్టడంలో సాయపడ్డాయి.

మళ్లీ కాంగ్రెస్‌లో కొండా సురేఖ లేఖ కలకలం

హైదరాబాద్ డిసెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణ కాంగ్రెస్ లో ముసలం చల్లారడం లేదు. ఢిల్లీ నుంచి పెద్దలు దిగ్విజయ్ సింగ్ వచ్చి సీనియర్లను బుజ్జగించి నచ్చచెప్పినా సరే ఇంకా అసమ్మతి చెలరేగుతూనే ఉంది. దిగ్విజయ్ ఇక్కడి సీనియర్ నేతలతో మాట్లాడి.. సయోధ్య కుదుర్చే ప్రయత్నం చేసి తనవంతుగా చెప్పాల్సింది చెప్పి వెళ్లిపోయారు. అయితే ఆయన వెళ్లినా కూడా పదవుల పంచాయితీ మాత్రం ఇంకా తగ్గడం లేదు.ఇక దిగ్విజయ్ సింగ్ వెళ్లిపోయినా సరే అసమ్మతిని రగిలిస్తూనే ఉన్నారు కొండా సురేఖ. ఈ కాంగ్రెస్ ఫైర్ బ్రాండ్ తాజాగా దిగ్విజయ్ సింగ్ కు లేఖ రాశారు. ఆ లేఖలో తనకు కాంగ్రెస్ పార్టీలో రెండు పదవులును ప్రస్తావిస్తూ ఏ పదవిని తనకు ఇచ్చినా న్యాయం చేస్తా అంటూ పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో పనిచేసిన మాజీ మంత్రి గా తన అభిప్రాయాలు తెలియజేస్తూ టిపిసిసీ కమిటీలో తనకు స్థానం కల్పించాలని దిగ్విజయ్ సింగ్ కు కొండా సురేఖ లేఖ రాశారు. ఈ లేఖలో ఆమె దిగ్విజయ్ సింగ్ ను అనారోగ్య కారణాలతో కలవేకపోయానని.. అంతేకాదు.. 1995లో రాజకీయాలను ప్రారంభించిన తాను నాలుగుసార్లు ఎమ్మెల్యేగా పనిచేశానని.. ఒకసారి మంత్రిగా పనిచేశానని.. 2 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నో మంచి పనులు చేవానని చెప్పుకొచ్చారు.కొండా దంపతులుగా అందరితో పిలిపించుకునే తాము అటు ఆంధ్రప్రదేవ్ ఇటు తెలంగాణ రెండు రాష్ట్రాల్లో మంచి పేరు సంపాదించామని కొండా సురేఖ తెలిపారు. తనకు పొలిటికల్ అఫైర్స్ కమిటీలో సభ్యురాలిగా అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు అని పేర్కొన్న కొండా సురేఖ తనకు ఉన్న రాజకీయ అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని తనకు ఏఐసీసీ సెక్రటరీ కానీ.. వర్కింగ్ ప్రెసిడెంట కానీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.పొలిటికల్ అఫైర్స్ కమిటీకి రాజీనామా చేసిన సమయంలో తాను ఈ విషయాన్ని రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లానని కొండా సురేఖ లేఖలో పేర్కొన్నారు. దిగ్విజయ్ సింగ్ కు రాసిన లేఖలో తనకు అవకాశం కల్పించాలని.. కాంగ్రెస్ ను గెలిపించడానికి అవకాశం ఇవ్వాలని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో ఈ లేఖను పోస్ట్ చేసిన కొండా సురేఖ ఇక ఈ లేఖను రాహుల్ గాంధీ ప్రియాంకా గాంధీ ఏఐసీసీలకు కూడా ట్యాగ్ చేయడం విశేషం.

యేటా పెరుగుతున్న లద్దాఖ్లో ప్రెగ్నెన్సీ టూరిజం..!!

న్యూ డిల్లీ డిసెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);గర్భం దాల్చేందుకు భారత్ కు వచ్చే విదేశీయుల సంఖ్య ఏటా పెరుగుతోంది. ప్రెగ్నెన్సీ టూరిజంగా విదేశీయులు పిలుచుకుంటున్న ఈ తతంగం వెనుక పెద్ద కథే ఉంది. మేం ఆరుల్యం అందుకే విదేశీయులు మా పొందు కోరుకొని గర్భం దాల్చేందుకు ఇష్టపడుతారంటూ లద్దాఖ్ లోని ఓ సమూహం గర్వంగా చెబుతుండటం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది.పూర్తి వివరాల్లోకి వెళితే.. లద్దాఖ్లో సింధూ నది ఒడ్డున ఉండే బియామా.. దాహ్.. హానూ.. దార్చిక్ గ్రామాలకు చెందిన సుమారు 5వేల బ్రోక్పా జాతి ప్రజలు తమను తాము చిట్టచివరి 'స్వచ్ఛమైన ఆర్యులు'గా చెప్పుకుంటున్నారు. ప్రస్తుతం స్మార్ట్ ఫోన్లు అన్ని గ్రామాలకు చేరుకోవడంతో బ్రోక్పా జాతి ప్రజల గురించి ఇంటర్నెట్లో వెతికే వారి సంఖ్య బాగా పెరిగిపోయింది.బ్రోక్పా ప్రజలు భారత్ లోని లద్దాక్ ప్రాంతంలో ఉంటున్నారని తెలుసుకుంటున్న విదేశీయులు వీరితో సంభోగం జరిపి గర్భం దాల్చేందుకు ఇష్టపడుతున్నారు. వీరి ద్వారా ప్రెగ్నెన్సీ చేయించుకొని తిరిగి తమ దేశానికి వెళుతున్నారు. ఇదే విషయాన్ని 2007లో సంజీవ్ శివన్ తీసిన 'ది ఆచ్టంగ్ బేబీ... ఇన్ సెర్చ్ ఆఫ్ ప్యూరిటీ' అనే డాక్యుమెంటరీలో వివరించారు.ఇందులో ఓ జర్మనీకి చెందిన ఓ యువతి లద్దాఖ్ వచ్చి.. ఇక్కడి వ్యక్తి సాయంతో గర్భం దాల్చినట్లు పేర్కొన్నారు. ఈ ప్రాంతంలోని వారు ఇదే విషయాన్ని చెబుతుండటం గమనార్హం. అయితే ఈ విషయాన్ని అందరితో పంచుకోవడానికి బోక్పా ప్రజలు పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. ఎందుకంటే దీని వల్ల ఎక్కడ తమ జాతికి చెడ్డపేరు వస్తుందోనని భయపడుతున్నారు. కాగా బాతాలిక్ గ్రామానికి చెందిన ఓ దుకాణదారుడు మాత్రం ఈ విషయంపై పలు ఆసక్తికర విషయాలను వెల్లడించాడు. 'కొన్నేళ్ల క్రితం జర్మనీకి చెందిన ఓ మహిళతో తాను లేహ్ లోని హోటళ్లలో చాలా రోజులు గడిపానని.. ఆమె గర్భం దాల్చాకే ఇక్కడి నుంచి వెళ్లిపోయిదని తెలిపాడు. ఆ మహిళ కొన్నేళ్ల తర్వాత పుట్టిన బిడ్డను తీసుకొని నన్ను కలవడానికి వచ్చిందని వివరించాడు.ఇకపోతే బ్రోక్పా ప్రజలంతా మిగతా లద్దాఖ్ వాసులతో పోలిస్తే విభిన్నంగా ఉంటారు. బియామా.. గార్కొనే దార్చిక్ దాహ్.. హానూ లాంటి గ్రామాల్లోని ప్రజలు చాలా పొడుగ్గా చూడటానికి అందంగా ఉంటారు. వీరిని చూడగానే ఆర్యులనేలా కన్పిస్తారు. లద్దాఖ్ వాసులతో పోలిస్తే తమ ఆచార వ్యవహారాలు వేరుగా ఉంటాయని ల్వామో అనే బ్రోక్పా యువతి తెలిపింది.

మేము కూడా ఆర్యుల మాదిరిగానే ప్రకృతిని ఆరాధిస్తాం.. మా సంస్కృతి వైదిక సంస్కృతితో ముడిపడి ఉంటుందని ఆమె వెల్లడించింది. మా భాషపై కూడా సంస్కృతం ప్రభావం ఉంటుందని తెలిపిది. మేం సూర్యుడిని సూర్య్ అని.. గుర్రాన్ని అశ్వ్ అంటామని వివరించింది. మేం దేవి దేవతలను పూజిస్తామని ల్వామో తెలిపింది.చరిత్రకారుల సైతం బ్రోక్పా ప్రజలపై అనేక పరిశోధనలు చేసి వీరంతా ఆర్యులేనని తేల్చి చెప్పారు. ఎహెచ్.డ్రెంకీ అనే చరిత్రకారుడు హిస్టరీ ఆఫ్ వెస్టర్న్ టిబెట్ అనే పుస్తకంలో దర్ద్ అనే ప్రాంతాన్ని ఆర్యన్ స్టాక్ గా అభివర్ణించారు. ఇంకా చాలా మంది రచయితలు కూడా తమను అలెగ్జాండర్ ద గ్రేట్ వారసులని గుర్తించారని పేర్కొన్నారు. ఈ కారణంగానే యేటా ఆ ప్రాంతంలో ప్రెగ్నెన్సీ కోసం వచ్చే విదేశీ మహిళల సంఖ్య పెరిగిపోతుంది.

క్రీడాకారులకు మంత్రి పువ్వాడ శుభవార్త

- అంతర్జాతీయ ప్రమాణాలతో టెన్నిస్ కోర్టులు సిద్ధం

- నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో కోర్టులు ఏర్పాటు

ఖమ్మం, డిసెంబర్ 26: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం క్రీడాకారులకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శుభవార్తను తెలిపారు. నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా టెన్నిస్ కోర్టును ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ మినహా ఎక్కడా లేనివిధంగా ఒక క్రీడా ప్రాంగణంలో మూడు కోర్టులను ఆస్ట్రేలియా టెన్నిస్ కోర్టుల రీతిలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చొరవ ఫలితంగా విశాలంగా తీర్చిదిద్దారు. శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని భావించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఇప్పటికే నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంకు ప్రగతి హంగులను అద్ది క్రీడలను ప్రోత్సహిస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేసిన ఈ టెన్నిస్ కోర్టులు టెన్నిస్ క్రీడాకారులు కు ఎంతో ఉపయోగపడనున్నాయి. ఎక్కడా లేని రీతిలో టెన్నిస్ కోర్టులను ఖమ్మం పటేల్ స్టేడియంలో ఏర్పాటు చేసేందుకు నిరంతరం కృషి చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు క్రీడాకారులు, క్రీడా అభిమానులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

పినపాకలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన

ఖమ్మం, డిసెంబర్ 26: (నేటినిజం ప్రతినిధి): బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పినపాక నియోజకవర్గంలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా అశ్వాపురం, మణుగూరు మండలాలను సందర్శించారు. అశ్వాపురంలోని మొండికుంట, నెల్లిపాక బంజర, బిజి కొత్తూరు, మణుగూరులోని తోగ్గూడెం, సంతోష్ నగర్, పి.వి కాలనీ, బొంబాయికాలనీ, ఎన్టీఆర్ నగర్, కూనవరం, విప్పల సింగారం, చెరువు ముందు సింగారం, సమితి సింగారం, సుందరయ్య నగర్, శేషగిరి నగర్, రాజు పేట, ఆదర్శనగర్, రాజీవ్ గాంధీనగర్, అశోక్ నగర్, గొల్లకొత్తూరు, శాంతినగర్, పగిడేరు, పగిడేరు ఎస్టీ కాలనీ, సాంబాయిగూడెం, రామానుజవరం గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన పలువురు వ్యక్తుల కుటుంబాలను పరామర్శించారు. వివిధ ప్రమాదాల్లో గాయపడిన పలువురు వ్యక్తులను పరామర్శించి ఓదార్చారు. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పలువురిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక సాయాలను కూడా అందజేశారు. ఆపదలో అండగా ఉంటాననే భరోసా ఇచ్చారు. అదేవిధంగా ఇటీవల వివాహం చేసుకున్న పలు నూతన జంటలను ఆశీర్వదించి పట్టువస్త్రాలను కానుకగా అందజేశారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, ఎంపీపీ ముత్తినేని సుజాత, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

సమస్యల పరిష్కారంలో ఎస్టీయూటీఎస్ కృషి అభినందనీయం

హైదరాబాద్, డిసెంబర్ 26:ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ల విషయంలో సీఎం కేసీఆర్ సానుకూలంగా ఉన్నారని ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. త్వరలోనే మీ ఆకాంక్షను విద్యాశాఖ మంత్రి నేతృత్వంలో నెరవేరుస్తామని పేర్కొన్నారు. ఎల్బీనగర్, మన్సూరాబాద్ డివిజన్ పరిధి ఎంఆర్‌రెడ్డి గార్డెన్‌లో శనివారం ఎస్టీయూటీఎస్ (స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్) వజ్రోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, నిరంజన్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి హాజరై సీపీఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు ఎస్టీయూటీఎస్ రూపొందించిన ప్రత్యేక సంచిక, సంఘం నూతన సంవత్సర డైరీ, తెలంగాణ జాతి రత్నాలు, 2023 క్యాలెండర్, 2023 జీఓల పుస్తకాలను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ? 75 ఏండ్లు పూర్తి చేసుకున్న ఒకేఒక సంఘం ఎస్టీయూటీఎస్ అని, టీచర్ల సమస్యలు పరిష్కరించడంలో ఆ సంఘం కృషి అభినందనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం మోడల్ స్కూళ్లను రద్దు చేసినప్పటికీ, అంగన్‌వాడీల బడ్జెట్‌కు సగం మేర కోత పెట్టినప్పటికీ వాటిని యథావిధిగా కొనసాగిస్తున్నామని, మరింత బలోపేతం చేశామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు 298 రెసిడెన్షియల్ స్కూళ్లు ఉంటే ఇప్పుడు వాటిని 1201కి పెంచామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రెసిడెన్షియల్ స్కూళ్లకు 390 కోట్లు ఖర్చు పెడితే స్వరాష్ట్ర పాలనలో 3250 కోట్లు ప్రభుత్వం ఖర్చు పెడుతున్నదన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత 2014-15 బడ్జెట్‌లో విద్య కోసం 9250 ఖర్చు పెడితే ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో 25 వేల కోట్లు కేటాయించామని పేర్కొన్నారు. ఆరోగ్యశాఖ నుంచి వైద్య విద్య, నర్సింగ్, బీఫార్మసీ,పారా మెడికల్ కోర్సులతో పాటు ప్రతి జిల్లాలో ఒక మెడికల్ కాలేజీని ఏర్పాటు చేశామని తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వాన్ని కేంద్రం ఆర్థికంగా ఇబ్బందులు పెడుతున్నదని మంత్రి హరీశ్ రావు అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం 15 వేల కోట్ల ఎఫ్ఆర్‌బీ నిధుల్లో కోత పెట్టిందన్నారు. బోరు బావి వద్ద మోటర్ పెట్టమన్నందుకు రెండేండ్లలో 12 వేల కోట్ల నిధులు మన రాష్ట్రానికి రాకుండా కేంద్ర ప్రభుత్వం చేసిందని తెలిపారు. 15వ ఫైనాన్స్ కమిషన్ 5 వేల కోట్లు తెలంగాణకు ఇవ్వాలని సూచించినప్పటికీ కేంద్రం ఇవ్వకుండాఉద్దేశపూర్వకంగా ఆపిందని ఆరోపించారు. రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన 40 వేల కోట్లను రెండేండ్లుగా కేంద్రం నిలిపివేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏమి ఆచరిస్తదో, దేశం అదే ఆచరిస్తది అనే అంత గొప్పగా సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దారని మంత్రి హరీశ్ రావు తెలిపారు.

స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ (ఎస్‌టీయూటీఎస్) అధ్యక్షుడు జి. సదానందం గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.పర్వత్‌రెడ్డి, సంఘం మాజీ అధ్యక్షులు బి. భుజంగరావు, బి.నరేంద్రరెడ్డి, ఆర్థిక కార్యదర్శి బి. రవి, ఏఐఎస్‌టీఎఫ్ ఆల్ ఇండియా ఉపాధ్యక్షులు పి.బ్రహ్మచారి, ఎస్‌టీయూఏపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.సాయి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న, మాజీ అసోసియేట్ అధ్యక్షురాలు డి.కమలారెడ్డి, సభ్యులు కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

కరోనా కష్ట కాలంలో విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు చేసిన కృషి అభినందనీయమని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. టీచర్ల ప్రమోషన్లు, బదిలీల విషయంలో భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు ఎదురవ్వకుండా పారదర్శకంగా వ్యవహరించాలని సీఎం కేసీఆర్ తెలిపారని చెప్పారు. సీఎం విద్యావ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. మన ఊరు ? మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం, ఉపాధ్యాయులు ఒకరికొకరు సహకరించుకుంటూ సమస్యలను పరిష్కరించుకుందామన్నారు.

ముఖ్యమంత్రి సభ ప్రాంగణాన్ని పరిశీలించిన ఏసీపీ

ఖమ్మం, డిసెంబర్ 26: (నేటినిజం ప్రతినిధి): కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈనెల 29న ఖమ్మం రానున్న నేపథ్యంలో ఆయన భద్రత ఏర్పాట్లు, మరియు ఆయన హాజరు అవుతున్న డిగ్రీ కాలేజీ గ్రౌండ్ ను ఖమ్మం ఏసీపీ, సీపీఎం నాయకులు పరిశీలన చేశారు. 29న ఖమ్మం నగరం ఎస్ఆర్అండ్ బీజీఎన్ఆర్, డిగ్రీ కాలేజీలో భారీ బహిరంగ సభ జరగబోతుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సభ వేదికను, ముఖ్యమంత్రి వచ్చే రహదారుల ఏర్పాట్లపై ఏసీపీ సూచనలు చేశారు. నగరంలోకి వచ్చే వాహనాలు ఎక్కడ పార్కింగ్ చేయాలో సూచనలు చేశారు. పెవిలియన్ గ్రౌండ్ నుంచి వచ్చే భారీ ర్యాలీకీ ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని ఏసీపీ అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, సీఐ శ్రీధర్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్ పాల్గొన్నారు.

నన్ను కూరలో కరివేపాకులా వాడుకుని వదిలేశారు

- మైనింగ్ కింగ్ గాలి సంచలన వ్యాఖ్యలు!

బెంగళూరు డిసెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఓబుళాపురం మైనింగ్ కంపెనీ (ఓఎంసీ) పేరుతో ఆంధ్రప్రదేశ్ కర్ణాటక సరిహద్దుల్లో నిర్దేశించిన పరిమితికి మించి ఇనుప ఖనిజాన్ని తవ్వేసి వందల కోట్ల రూపాయలు ఆక్రమించినట్టు గాలి జనార్దన్‌రెడ్డిపై కేసులు నమోదైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అధికారులను బెదిరించడం లంచాలు ఇవ్వజూపడం పన్నులు ఎగ్గొట్టడం వంటి పలు కేసుల్లో గాలి జనార్దన్ రెడ్డి జైలుపాలు కూడా అయ్యారు. రెండేళ్లకు పైగానే జైలులో ఉన్నారు.గతంలో కర్ణాటకలోని బళ్లారి జిల్లాతోపాటు రాయచూరు తదితర జిల్లాలను కూడా తన కనుసైగతో శాసించారు.. గాలి జనార్దన్‌రెడ్డి ఆయన సోదరుడు గాలి సోమశేఖరరెడ్డి. ఆ తర్వాత ఓఎంసీ వ్యవహారంలో గాలి జనార్దన్ రెడ్డి నాటి బీజేపీ ప్రభుత్వంలో మంత్రి పదవిని కూడా పోగొట్టుకుని జైలుపాలయ్యారు. ఈ నేపథ్యంలో బీజేపీ తనను కూరలో కరివేపాకులా వాడుకుని వదిలేసిందని మైనింగ్ కింగ్ మాజీ మంత్రి గాలి జనార్దన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలోనూ కర్ణాటకలోనూ అధికారంలో ఉన్న బీజేపీ తనకు చేసిందేమీ లేదన్నారు. కల్యాణ రాజ్య ప్రగతి పక్ష పేరుతో తాజాగా గాలి కొత్త పార్టీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.2018 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయానికి కృషి చేసినా తనకు ఎలాంటి గుర్తింపు హోదా ఇవ్వలేదని గాలి జనార్దన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓబుళాపురం మైనింగ్ కంపెనీ కింద తాను నిజాయతీగానే మైనింగ్ చేశానని తెలిపారు. అప్పట్లో బళ్లారి నుంచి పోటీ చేసిన బీజేపీ నేత సుష్మా స్వరాజ్ కు తాను మద్దతిచ్చాననే తనను టార్గెట్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తన ప్రత్యర్థులు తనపై తప్పుడు కేసులు పెట్టారని ఆరోపించారు. తనపై ఉన్న కేసుల నుంచి తాను నిర్దోషిగా బయటపడతానని గాలి ధీమా వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షాపైన గాలి జనార్దన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బి. శ్రీరాములు తరఫున ప్రచారం చేయాలని అమిత్ షా కోరారని తెలిపారు. నాటి ఎన్నికల్లో తనను చిత్రదుర్గ జిల్లాలోని మొలకాల్మూరు అసెంబ్లీ నియోజకవర్గానికే పరిమితం చేశారని ఆరోపించారు. మొలకాల్మూరులో శ్రీరాముల తరఫున ప్రచారం చేశానని వెల్లడించారు. తనను రాష్ట్రవ్యాప్తంగా చురుగ్గా ఉండేలా చేసి ఉంటే బీజేపీ 130 సీట్లకు పైగా గెలిచి ఉండేదన్నారు. శ్రీరాముల తరఫున ప్రచారం చేస్తే.. ఎన్నికలయ్యాక మంచి హోదా ఇస్తామని అమిత్ షా ఇచ్చారని చెప్పారు. తర్వాత తనను వాడుకుని వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు.గత శాసన సభ ఎన్నికల్లో బీజేపీకి 104 సీట్లు వచ్చాయని గాలి జనార్దన్ రెడ్డి గుర్తు చేశారు. గాలి జనార్దన్ రెడ్డిని బీజేపీ సరిగ్గా ఉపయోగించుకోలేదని అప్పట్లో మీడియాలో వార్తలు కూడా వచ్చాయన్నారు.ఆ తర్వాత బెంగళూరు వచ్చిన అమిత్ షా.. గాలి జనార్దన్ రెడ్డికి బీజేపీతో సంబంధం లేదన్నారని వాపోయారు. ఈ విషయాన్ని మీడియాలో చూసి తాను తన భార్య చాలా బాధపడ్డామని తెలిపారు.తాను బాగున్నప్పుడు అందరూ తన దగ్గరకు వచ్చారని.. తాను కష్టాల్లో ఉంటే పట్టించుకోలేదన్నారు. మాజీ ముఖ్యమంత్రులు యడియూరప్ప జగదీష్ షెట్టార్ తప్ప ఎవరూ తనకు ధైర్యం చెప్పలేదన్నారు.యడియూరప్ప కుమారుడు బీవై విజయేంద్రకు వరుణలో టిక్కెట్ ఇచ్చి ఉంటే 2018 ఎన్నికల్లో బీజేపీకి ఇంకా ఎక్కువ సీట్లు వచ్చేవన్నారు. విజయేంద్రను కూడా బీజేపీ అధిష్ఠానం మోసం చేసిందని గాలి జనార్దన్ రెడ్డి ఆరోపించారు.కాగా తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటకలో మంచి అనుచర గణం కలిగిన గాలి జనార్దన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారాయి. ఏకంగా కేంద్రంలో నెంబర్ టూగా ఉన్న అమిత్ షాపైనా హాట్ కామెంట్స్ చేయడంతో బీజేపీ నేతలు ఎలా స్పందిస్తారో వేచిచూడాల్సి ఉంది.

అవినీతి కేసులో లాలూ ప్రసాద్ యాదవ్‌పై కేసును రీఓపెన్ చేసిన సీబీఐ

బీహార్ డిసెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఆర్జేడీ అధినేత, బీహార్ మాజీ ము

సాగునీటి రాకతో గ్రామాలకు వలసలు : మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి, డిసెంబర్ 26:సంక్షేమం, అభివృద్ధికి తెలంగాణ దిక్సూచిగా మారిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. సాగునీటి రాకతో గ్రామాలకు వలసలు పెరిగాయన్నారు. ఉపాధి లేక పట్టణాలకు వలస వెళ్లిన వారు తిరిగి గ్రామాల బాటపట్టారని తెలిపారు. పెద్దమందడి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి ప్రసంగించారు.

మారుతున్న కాలానికి అనుగుణంగా గ్రామీణ జీవనవిధానం మారుతూ వస్తున్నది అని చెప్పారు. గ్రామాలలో ఉపాధి అవకాశాలు పెరగడంతో పట్టణాలపై ఒత్తిడి తగ్గుతున్నదని స్పష్టం చేశారు. పట్టణాలకు ధీటుగా పల్లెల్లో ప్రజలకు అన్ని వసతులు ఉండాలన్నది ప్రభుత్వ ఆలోచన అని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. విద్య, వైద్యం, సాగునీరు, తాగునీరు, రహదారుల నిర్మాణం, పల్లె ప్రకృతివనాలు, వైకుంఠధామాల నిర్మాణం, పారిశుద్ధ్యం నిర్వహణకు ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతున్నామని చెప్పారు.

దేశంలోని ఏ రాష్ట్రంలోనూ తెలంగాణ మాదిరిగా ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి జరగడం లేదన్నారు. తెలంగాణ మాదిరిగా ఎక్కడా రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, కళ్యాణలక్ష్మి, వ్యవసాయానికి ఉచితంగా 24 గంటల కరెంట్, అమ్మఒడి, గురుకుల పాఠశాలలు, సన్నబియ్యం అన్నం, ఆసరా ఫించన్ వంటి పథకాలు అమలుకావడం లేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపు, దార్శనికతకు తెలంగాణ నిదర్శనం అని నిరంజన్ రెడ్డి తెలిపారు.

తైవాన్‌పై చైనా బలప్రదర్శన.. 24 గంటల్లో సుమారు 71 యుద్ధ విమానాలతో విన్యాసాలు

-ఏడు భారీ నౌకలను కూడా తైవాన్ దిశగా చైనా మళ్లింపు

తైపి డిసెంబర్ 26 : : తైవాన్‌పై చైనా బలప్రదర్శన కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో సుమారు 71 యుద్ధ విమానాలతో చైనా సైనిక సత్తా చాటింది. ఏడు భారీ నౌకలను కూడా తైవాన్ దిశగా చైనా మళ్లించినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని తైవాన్ రక్షణ మంత్రిత్వశాఖ పేర్కొన్నది. అమెరికా రక్షణ బిల్లులో తైవాన్‌కు కొన్ని కేటాయింపులు చేసిన నేపథ్యంలో ఆ దేశంపై చైనా ఆగ్రహంగా ఉంది. తైవాన్‌పై చైనా సైనిక వేధింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.తైవాన్ తమ భూభాగమే అని చైనా వాదిస్తున్న విషయం తెలిసిందే. తైవాన్ జల సంధి వరకు సుమారు 47 చైనా రక్షణశాఖ విమానాలు వచ్చినట్లు తైవాన్ రక్షణశాఖ తెలిపింది. జే-16 ఫైటర్ జెట్స్ 18, జే-1 ఫైటర్ విమానాలు 11, ఆరు సుఖోయ్-30 ఫైటర్ విమానాలతో పాటు డ్రోన్లను కూడా తైవాన్‌పైకి చైనా పంపినట్లు అంచనా వేస్తున్నారు.

సిట్‌ను కాదని సీబీఐకి బదిలీ చేయడం సరికాదు : ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 26: బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు కేసును ప్రత్యేక దర్యాప్తు సంస్థ(సిట్)ను కాదని సీబీఐకి బదిలీ చేయడం సరికాదు అని తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం రోహిత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.

ఈడీ చేసిన విచారణలో ఏమి దొరకలేదు కాబట్టే సీబీఐని రంగంలోని దించుతున్నారని భావిస్తున్నానని రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. తమకు న్యాయ వ్యవస్థపై పూర్తి విశ్వాసం ఉందని స్పష్టం చేశారు. హైకోర్టు ఆర్డర్ కాపీ వచ్చిన తర్వాత.. దాన్ని ఆధారం చేసుకుని అప్పీల్‌కు వెళ్లాలా? సుప్రీంకోర్టుకు వెళ్లాలా? అన్నది నిర్ణయిస్తాం అని తెలిపారు.

సీబీఐ, ఈడీ, ఐటీ కేంద్రం చేతిలో అస్త్రాలుగా మారాయని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో హైకోర్టు ఆర్డర్ కాపీ వచ్చిన తర్వాత నిర్ణయం తీసుకుంటామన్నారు. సిట్‌ను కాదని సీబీఐకి బదిలీ చేయడం సరికాదన్నారు. దేశంలో ఏం జరుగుతుందో తెలంగాణ ప్రజలు గమనించాలని సూచించారు. దొంగ స్వాములతో సంబంధం లేదంటూనే బీజేపీ వారిని కాపాడే ప్రయత్నం చేస్తోందన్నారు. బీఎస్ సంతోష్ దొంగ పని చేయకపోతే విచారణకు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. ఈ కేసు ఈడీ పరిధిలోకి రాకపోయినా విచారణకు పిలిచారు. ఈడీ విచారణపై హైకోర్టులో రిట్ దాఖలు చేశానని తెలిపారు. బీజేపీ నేతలు, దొంగస్వాములు చెప్పిందే జరుగుతోందన్నారు. కోర్టులను బీజేపీ నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారు. న్యాయం తమ వైపు ఉందన్నారు. న్యాయ వ్యవస్థ ఏ తీర్పు ఇచ్చినా కట్టుబడి ఉంటామని రోహిత్ రెడ్డి స్పష్టం చేశారు.

రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యనిర్వాహకుల కొత్త సంఘం

హైదరాబాద్, డిసెంబర్ 26: రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ కార్యనిర్వాహక అధికారుల సంఘం (గ్రేడ్-1,2,3) నూతన కార్యవర్గ సమావేశం శనివారం సాయంత్రం చిక్కడపల్లి వివేక్‌నగర్‌లోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యనిర్వాహక సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడిగా అంజనారెడ్డి, నూతన అధ్యక్షుడిగా నరేందర్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎ.మారుతి, ఉపాధ్యక్షులుగా అంబుజ, శ్రీనివాస్‌రాజు, లక్ష్మారెడ్డి, సత్యచంద్ర, వేణుగోపాల్, కాంతారెడ్డి, సార శ్రీనివాస్, సతీశ్, ప్రధాన కార్యదర్శి అద్దంకి నాగేశ్వర రావు, రాజేశ్‌కుమార్, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ శర్మ, స్నేహలత, ఎన్.లావణ్య, ఆంజనేయులు, సుదర్శన్, ప్రచార కార్యదర్శులుగా మహేందర్ గౌడ్, ఎన్.వీరేశం, సతీశ్‌కుమార్, భాగ్యలక్ష్మి, ఎస్.రవీందర్, కోశాధికారిగా యు.శశిధర్, నరేందర్‌రెడ్డి, కార్యనిర్వాహక సభ్యులుగా మహేందర్‌కుమార్, నరేందర్, సత్యానారాయణ, జి.వేణు, పి.వేణుగోపాల్, కె.వేణుగోపాల్, విశ్వనాథ శర్మ, ఉమారాణి, రమేశ్, వెంకట్‌రెడ్డి ఎన్నికయ్యారు.

న్యాక్ సెంటర్‌తో నిరుద్యోగల జీవితాల్లో వెలుగులు

-న్యాక్ సెంటర్ ఏర్పాటుతో ఉద్యోగ అవకాశాలు

పెద్దపల్లి డిసెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం లో సంక్షేమ శాఖ మంత్రి

కొప్పుల ఈశ్వర్ గారి ప్రత్యేక చొరవతో నేషనల్ అకాడమీ ఆఫ్ నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ సెంటర్ ను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది..ఈ శిక్షణ కేంద్రం రావడం వల్ల గ్రామీణ ప్రాంతాలకు చెందిన 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయసున్న నిరుద్యోగులు ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవచ్చు, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (న్యాక్) ద్వారా ఎన్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగులకు వివిధ కోర్సుల్లో ఉచిత శిక్షణ పొందవచ్చు,గ్రామీణ ప్రాంతాలకు చెందిన 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయసున్న నిరుద్యోగులు ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవచ్చు, వీరికి శిక్షణతో పాటు భోజన వసతి కూడా కల్పించనున్నారు. ఈ కేంద్రంలో ఎలక్ట్రికల్, టైలరింగ్, మేషన్, ప్లంబర్, పెయింటింగ్ తదితర రంగాల్లో యువతీయువకులు శిక్షణ పొందుతున్నారు. మహిళలకు మూడు నెలల టైలరింగ్ సర్టిఫికెట్ కోర్సును నిర్వహిస్తున్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత సంస్థ నుంచి ఉచితంగా కుట్టు మిషన్లను అందజేస్తున్నారు. ఉపాధి దొరకాలంటే నైపుణ్యం ఉండాల్సిందే, గ్రామీణ ప్రాంతాల్లో ఎలక్ట్రీషియన్, ప్లంబింగ్, వెల్డింగ్, పెయింటింగ్ వంటి రంగాల్లో నైపుణ్యాలున్న వారి కొరత ఉందని సర్కారు గుర్తించింది. ఇందులో భాగంగా నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ద్వారా నిరుపేద కుటుంబాల్లో అర్హులైన యువతకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ రంగాల్లో ఉచితంగా నైపుణ్యమైన శిక్షణ ను అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నది.

వంగవీటి మోహన్ రంగాకు ఘన నివాళులు

ఖమ్మం, డిసెంబర్ 26: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగరంలోని 19వ డివిజన్ నందు వంగవీటి మోహన్ రంగా వర్ధంతి సందర్భంగా హెల్పింగ్ హాండ్స్ ఫౌండర్ పారా ఉదయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమానికి ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, హాజరై వంగవీటి మోహన్ రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం పారా ఉదయ్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేయించి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కమర్తపు మురళి, రాపర్తి శరత్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పారా నాగేశ్వరావు, నాయకులు మాదురి సైదారావు, మాటేటి కిరణ్, పారా సత్యం, మరియు హెల్పింగ్ హాండ్స్ యువత తదితరులు పాల్గొన్నారు.

నవ భారతం తన దీర్ఘకాలిక వారసత్వ పునరుద్ధరణ- ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 26: ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ ఢిల్లీలోని మేజర్ ధ్యాన్‌చంద్ జాతీయ స్టేడియంలో 'వీర్ బాల్ దివస్' (వీరబాలల దినోత్సవం) నేపథ్యంలో నిర్వహించిన చారిత్రక కార్యక్రమంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా దాదాపు 300 మంది బాల కీర్తనిలు ఆలపించిన 'షాబాద్ కీర్తన' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఢిల్లీలో దాదాపు 3 వేల మంది చిన్నారులతో నిర్వహించిన కవాతును ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. కాగా, 2022 జనవరి 9న గురు గోవింద్ సింగ్ జయంతి వేడుకల నేపథ్యంలో ఆయన కుమారులైన సాహిబ్‌జాదా- 'బాబా జొరావర్ సింగ్, బాబా ఫతే సింగ్'ల అమరత్వానికి గుర్తుగా ఏటా డిసెంబరు 26ను 'వీర్ బాల్ దివస్'గా నిర్వహించాలని నిర్ణయించినట్లు ప్రధాని ప్రకటించిన సంగతి తెలిసిందే.

ఈ మేరకు నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన వారినుద్దేశించి ప్రసంగిస్తూ- భారతదేశం నేడు తొలి 'వీర బాల్ దివస్' నిర్వహించుకుంటోందని ప్రధానమంత్రి గుర్తుచేశారు. దేశంలో నవారంభానికి ఈ దినం ఒక సంకేతమని, గతంలో దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ఎందరో మహానుభావులకు సామూహికంగా శిరసు వంచి కృతజ్ఞత ప్రకటించే రోజని పేర్కొన్నారు. "షహీదీ సప్తాహ్, వీర్ బాల్ దివస్ వంటివి కేవలం రగిలే భావోద్వేగ భాండాలు మాత్రమే కాదు... అవి అనంత స్ఫూర్తికి మూలం'' అని ప్రధాని వ్యాఖ్యానించారు.

అసమాన శౌర్యానికి, అపార త్యాగానికి వయస్సుతో నిమిత్తం లేదని 'వీర్ బాల్ దివస్' మనకు గుర్తుచేస్తుందని ప్రధాని అన్నారు. అలాగే దేశం కోసం పదిమంది సిక్కు గురువుల అవిరళ కృషిని, భారత ప్రతిష్ఠ పరిరక్షణ కోసం సిక్కు సంప్రదాయం చేసిన అపార త్యాగాన్ని'వీర్ బాల్ దివస్' గుర్తుకు తెస్తుందని వివరించారు. "భారతదేశమంటే ఏమిటో.. దాని గుర్తింపు ఏమిటో తెలిపేదే వీర్ బాల్ దివస్. అంతేకాదు... ఏటా మన గతాన్ని గుర్తుకు తెచ్చుకుని భవిష్యత్తును నిర్మించుకోవడానికి స్ఫూర్తినిస్తుంది. మన యువతరం శక్తి ఎంతటిదో కూడా ఇది తెలియజేస్తుంది" అని ప్రధాని అన్నారు. ఈ సందర్భంగా వీర సాహిబ్‌జాదాలతోపాటు సిక్కు గురువులు, మాతా గుర్జరీలకు ఆయన నివాళి అర్పించారు. "డిసెంబరు 26ను 'వీర్ బాల్ దివస్'గా నిర్వహించుకోవాలని ప్రకటించే అవకాశం లభించడం మా ప్రభుత్వానికి దక్కిన అదృష్టమని నేను భావిస్తున్నాను'' అని ప్రధాని పేర్కొన్నారు.

వెయ్యేళ్ల ప్రపంచ చరిత్ర భయంకర క్రూరత్వ అధ్యాయాలతో నిండి ఉందని ప్రధాని స్పష్టం చేశారు. ఈ హింసాత్మక క్రూరత్వం మనకు ఎక్కడ తటస్థించినా, దాన్ని దునుమాడటంలో మన వీరులు పోషించిన పాత్ర చరిత్ర పుటల్లో స్పష్టంగా కనిపిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు చమ్‌కౌర్, సిర్హింద్ యుద్ధాల్లో జరిగిందేమిటో మనమెన్నడూ మరువలేమని ప్రధాని గుర్తుచేశారు. ఇవి ఓ మూడు శతాబ్దాల కిందట ఈ గడ్డపైనే చోటుచేసుకున్నాయని తెలిపారు. "ఒకవైపు కళ్లకు మతోన్మాద పొరలు కమ్మిన మొఘల్ సుల్తానుల బలమైన సామ్రాజ్యం.. మరోవైపు భారత ప్రాచీన జీవన సూత్రాలకు అనుగుణంగా జ్ఞాన ప్రకాశులైన గురువులు" అని గుర్తుచేస్తూ "ఒకవైపు జడలు విప్పే హింసాత్మక మతోన్మాదం; మరోవైపు ప్రతి మనిషిలో దైవాన్ని చూసే ఆధ్యాత్మికత.. కరుణల ఔన్నత్యం" కనిపించేవని ప్రధానమంత్రి అన్నారు. వీటన్నిటి నడుమ ఇటు మొఘలులకు భారీ సైన్యాలుంటే, అటు అపార ధైర్యసాహసాలే బలం.. బలగంగా గురువుత్రులైన వీర సాహిబ్ జాదాలు. వారు ఒంటరివారైనా మొఘలుల ముందు తల వంచలేదు. దాంతో ఆగ్రహించిన ఆ క్రూరులు వారిద్దరినీ నిలబెట్టి సజీవంగా గోడ కట్టారు. ఆ విధంగా నాటి చిన్నారుల ధైర్యసాహసాలు శతాబ్దాలుగా మనకు స్ఫూర్తినిస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు.

అద్భుత చరిత్రగల ఏ దేశమైనా ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవంతో నిండినదై ఉండాలి.. కానీ, న్యూనతను రేకెత్తించే కల్పిత కథనాలు మనకు నూరిపోయబడ్డాయని ప్రధానమంత్రి విచారం వ్యక్తం చేశారు. అయినప్పటికీ స్థానిక సంప్రదాయాలు, సమాజం మన ఉజ్వల చరిత్రను సజీవంగా నిలిపాయని చెప్పారు. ముందడుగు పడాలంటే గతంపై సంకుచిత భాష్యాల నుంచి విముక్తం కావాల్సి ఉందని ప్రధాని స్పష్టం చేశారు. ఆ దిశగానే మన దేశం స్వాతంత్ర్య అమృత కాలంలో బానిస మనస్తత్వం జాడలు వదిలించుకోవాలని సంకల్పించిందని ఆయన గుర్తు చేశారు. ఆ మేరకు "వీర్ బాల్ దివస్' పంచ ప్రాణాలకు జీవాధారం వంటిది" అని పేర్కొన్నారు. ఔరంగజేబు, అతని బలగాల దౌష్ట్యాన్ని వీర సాహిబ్ జాదాలు ఎదురొడ్డి నిలిచారని ప్రధానమంత్రి గుర్తుచేశారు. వారి దృఢ సంకల్పం, ధైర్యసాహసాల ప్రాముఖ్యాన్ని వివరిస్తూ- భారత యువతరం క్రూరత్వానికి లొంగిబోదని, దేశ నైతికత పరిరక్షణలో ఎంతటి త్యాగానికైనా సిద్ధం కాగలదని వారు రుజువు చేశారని తెలిపారు. దేశం పట్ల నాటి యువత కర్తవ్యాన్ని వారి ఉదంతం ప్రస్ఫుటం చేస్తున్నదని చెప్పారు. అదేతరహాలో నేటి యువతరం కూడా ఉక్కు సంకల్పంతో దేశాన్ని ముందుకు తీసుకెళ్తోందని ప్రధానమంత్రి ప్రశంసించారు. అందుకే ఏటా డిసెంబర్ 26న 'వీర్ బాల్ దివస్' పాత్రకూ ప్రాముఖ్యం ఏర్పడిందని తెలిపారు.

సిక్కు గురు పరంపరకు నివాళి అర్పిస్తూ- సిక్కు సంప్రదాయం కేవలం ఆధ్యాత్మికత, త్యాగాలకు పరిమితం కాదని, ఒకే భారతం-శ్రేష్ఠ భారతం' భావనకు సిక్కు గురు పరంపర ప్రేరణ మూలమని ప్రధానమంత్రి అన్నారు. దేశవ్యాప్తంగాగల సాధుజనుల ప్రబోధాలు, వ్యాఖ్యానాలతో కూడిన శ్రీ గురు గ్రంథ్ సాహిబ్ విశాల దృష్టికి, సమ్మిళిత లక్షణానికి తిరుగులేని ఉదాహరణ అని పేర్కొన్నారు. గురు గోవింద్ సింగ్ జీవిత ప్రస్థానం కూడా ఇందుకు నిదర్శనమని ప్రధానమంత్రి అన్నారు. దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి 'పంచ్ ప్యారే' వచ్చిందన్న వాస్తవాన్ని ప్రస్తావిస్తూ- వీటిలో ఒకటి ప్రధాని జన్మభూమిలోని ద్వారక నుంచి వచ్చినదని ఆయన సగర్వంగా చెప్పారు. "దేశమే ప్రథమం' అన్న గురు గోవింద్ సింగ్ ప్రబోధం ఆయన దృఢ సంకల్పాన్ని ప్రతిబింబిస్తుంది" అని ప్రధాని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా శ్రీ మోదీ తమ కుటుంబ అపార వ్యక్తిగత త్యాగాన్ని ప్రస్తావిస్తూ- "దేశమే ప్రథమం' అనే సంప్రదాయం మనకు గొప్ప స్ఫూర్తినిస్తుంది" అని నొక్కిచెప్పారు.

భారత రాబోయే తరాల భవిష్యత్తు వారికి స్ఫూర్తినిచ్చే మూలాలపై ఆధారపడి ఉంటుందని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు. బాలలకు స్ఫూర్తినిచ్చే అసంఖ్యాక ఉదాహరణల్లో భరతుడు, భక్త ప్రహ్లాదుడు, నచికేతుడు, ధ్రువుడు, బలరాముడు, లవకుశులు, బాల కృష్ణుడు వంటి పాత్రలతోపాటు ప్రాచీన కాలం నుంచి ఆధునిక యుగందాకా ధైర్యసాహసులైన బాలబాలికలు భారత పరాక్రమానికి ప్రతిబింబంగా ఉన్నారని ప్రధాని అన్నారు.

నవ భారతం తన దీర్ఘకాలిక వారసత్వ పునరుద్ధరణ ద్వారా గత దశాబ్దాల తప్పులను సరిదిద్దుతోందని ప్రధానమంత్రి అన్నారు. ఏ దేశమైనా తన ఆదర్శాలను బట్టి గుర్తించబడుతుందని ఆయన పేర్కొన్నారు. ఒక దేశపు కీలక విలువలు పరివర్తనాత్మకం అయినప్పుడు దేశ భవిష్యత్తు కాలంతోపాటు మారుతుందని నొక్కిచెప్పారు. నేటి తరాలకు తమ జన్మభూమి చరిత్రపై స్పష్టత ఉంటేనే జాతి విలువల పరిరక్షణ సాధ్యమని ఉద్ఘాటించారు. "యువత సదా తాము అనుసరించదగిన, స్ఫూర్తినిచ్చే ఒక ఆదర్శ నమూనాను కోరుకుంటారు. అందుకే మనం శ్రీరాముని ఆదర్శాలను విశ్వసిస్తున్నాం... గౌతమ బుద్ధుడు, మహావీరుడు వంటి మహనీయుల నుంచి స్ఫూర్తి పొందాం. మహారాణా ప్రతాప్, ఛత్రపతి వీర శివాజీల మార్గాలను అధ్యయనం చేస్తూ గురునానక్ దేవ్ సూక్తులకు అనుగుణంగా జీవించే ప్రయత్నం చేస్తున్నాం'' అని ప్రధాని వ్యాఖ్యానించారు. మతం, ఆధ్యాత్మికతలను విశ్వసించే భారత సంస్కృతి, సంప్రదాయాలను ప్రస్తావిస్తూ- మన పూర్వీకులు పండుగలు, విశ్వాసాలతో ముడిపడిన భారతీయ సంస్కృతికి రూపాన్నిచ్చారని ప్రధాని పేర్కొన్నారు. ఆ చైతన్యాన్ని మనం శాశ్వతీకరించుకోవాల్సి ఉందని, అందుకే స్వాతంత్ర్య అమృత మహోత్సవాల సందర్భంగా దేశ స్వాతంత్ర్య పోరాట చరిత్ర వైభవ పునరుజ్జీవనానికి దేశం కృషి చేస్తోందని ప్రధాని అన్నారు. అలాగే గిరిజనంలో సాహసులైన స్త్రీ-పురుషులు పోషించిన పాత్రను ప్రతి వ్యక్తికీ చేరువచేసే కృషి కొనసాగుతున్నదని చెప్పారు. 'వీర్ బాల్ దివస్' సందర్భంగా నిర్వహించిన పోటీలు, కార్యక్రమాల్లో దేశంలోని ప్రతి ప్రాంతం నుంచి పోటీదారులు భారీగా పాల్గొనడంపై ఆయన హర్షం వ్యక్తంచేశారు. వీర సాహిబ్‌జాదాల జీవిత సందేశాన్ని సంపూర్ణ దృఢ సంకల్పంతో ప్రపంచవ్యాప్తం చేయాల్సిన అవసరాన్ని ఆయన పునరుద్ఘాటించారు.

ఈ కార్యక్రమంలో పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ భగవంత్ మాన్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏక్‌నాథ్ షిండే, కేంద్ర మంత్రులు శ్రీ హర్దీప్ సింగ్ పూరి, శ్రీ అర్జున్ రామ్ మేఘవాల్, శ్రీమతి మీనాక్షి లేఖి తదితరులు పాల్గొన్నారు.

సాహిబ్ జాదాల ఆదర్శప్రాయ ధైర్యసాహసాల గాథను పౌరులందరికీ... ముఖ్యంగా బాలలకు తెలిపి, వారిలో అవగాహన కల్పించడానికి ప్రభుత్వం దేశవ్యాప్తంగా పరస్పర, భాగస్వామ్య కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో వ్యాస రచన, క్విజ్ పోటీలు, ఇతర కార్యకలాపాలు నిర్వహించబడతాయి. రైల్వే స్టేషన్లు, పెట్రోల్ పంపులు, విమానాశ్రయాలు తదితరల బహిరంగ ప్రదేశాలలో డిజిటల్ ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయబడతాయి. సాహిబ్‌జాదాల జీవిత చరిత్ర, త్యాగం గురించి ప్రముఖులు ప్రజలకు వివరించే కార్యక్రమాలు దేశవ్యాప్తంగా నిర్వహించబడతాయి.

ప్రతి మహిళా వ్యాపారవేత్త కావాలి : మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

జనగామ, డిసెంబర్ 26: ఖమ్మం, మహబూబాబాద్ మహిళలు మిర్చి వ్యాపారం, జనగామ మహిళలు మామిడి పండ్లు, సీతాఫలాల వ్యాపారం చేస్తున్నారు. మంచి లాభాలు వస్తున్నాయి. ఆ మాదిరిగానే ప్రతి మహిళా వ్యాపారవేత్త కావాలి. వ్యాపారం చేసేందుకు ఆసక్తి ఉన్న మహిళలు ముందుకు వస్తే.. అలాంటి వారికి హైదరాబాద్‌లో శిక్షణ ఇప్పిస్తామని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పేర్కొన్నారు.

పాలకుర్తి నియోజకవర్గంలో 3 వేల మంది మహిళలకు కుట్టు మిషన్ శిక్షణా తరగతుల కార్యక్రమాన్ని మంత్రి దయాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక మహిళల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నారు. తాగునీటి కోసం మహిళలు పడుతున్న కష్టాలను చూసిన కేసీఆర్.. ఇంటింటికి మంచినీరు అందిస్తున్నారని తెలిపారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు మహిళా సంఘాలకు రూ. 4 వేల కోట్ల రుణాలు వచ్చేవి. ఇప్పుడు రూ. 18 వేల కోట్ల రుణాలు ఇస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాలు బాగా అభివృద్ధి కావాలన్నారు. గ్రామంలో ప్రతి వస్తువు మనమే తయారు చేయాలి. పసుపు, పప్పు దినుసులు, కారం అన్ని మనమే తయారు చేయాలి. డబ్బుకు ప్రభుత్వం దగ్గర ఢోకా లేదు. ఎంత డబ్బు అయినా ఇస్తాను. మీ మీద విశ్వాసం ఉందని దయాకర్ రావు పేర్కొన్నారు.

స్త్రీ నిధి కింద ఒక్కో మహిళకు రూ. 3 లక్షల చొప్పున ఇస్తున్నామని తెలిపారు. దురదృష్టవశాత్తూ చనిపోతే రుణం మాఫీ చేయమని సీఎం కేసీఆర్ చెప్పారు. ఒకవేళ సగం డబ్బులు కట్టిన తరవాత చనిపోతే మిగిలిన సగం కూడా వాపస్ ఇవ్వమన్నారని గుర్తు చేశారు. అభయ హస్తం కింద డబ్బులు కట్టిన వారికి మిత్తితో కలిపి వాపస్ ఇస్తున్నాం. డబ్బులు కట్టిన వారికి రూ. 2వేల పెన్షన్ కూడా ఇస్తామన్నారు.

సంగెం మండలంలో టెక్స్‌టైల్ పార్కుకు 10 వేల మంది అవసరం పడుతుందన్నారు. కొడకండ్లలో కూడా మినీ టెక్స్‌టైల్ పార్కు వస్తుందన్నారు. ఈ పార్కుల వల్ల మహిళలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. టెక్స్ టైల్ పార్కులో ఉద్యోగాలు ఇవ్వడానికి 35 సంవత్సరాల లోపు ఉన్న వారు కావాలి అని టెక్స్ టైల్ పార్క్ వాళ్ళు అడిగారు. అందుకే ఈ సారి శిక్షణ కోసం 35 ఏళ్లలోపు మహిళలు అని నిబంధన పెట్టాము. జాబ్ వద్దు అనుకున్న వాళ్ళు 40, 50 ఏళు ఉన్నా సరే.. వచ్చే బ్యాచ్ లో శిక్షణ ఇస్తాం అని తెలిపారు. ఈ కుట్టు మిషన్ల శిక్షణ కోసం సెర్ప్ నుంచి రూ. 10వేలు? స్త్రీ నిధి నుంచి రూ. 7 వేల చొప్పున ఒక్కొకరిపై రూ. 17 వేలు ఖర్చు చేస్తున్నాం అని దయాకర్ రావు తెలిపారు.

భారీగా తగ్గిన క్రెడిట్ కార్డుల వాడకం.. ఆరునెలల్లో ఫస్ట్‌టైం!

న్యూఢిల్లీ, డిసెంబర్ 26:ఆరు నెలల తర్వాత తొలిసారి నవంబర్‌లో క్రెడిట్ కార్డుల వినియోగం పడిపోయింది. జూలైలో ఓనంతో మొదలైన ఫెస్టివ్ సీజన్ ముగింపునకు సంకేతం అని భావిస్తున్నారు. అక్టోబర్ నెలతో పోలిస్తే 12 శాతానికి పైగా క్రెడిట్ కార్డు వినియోగం తగ్గిపోయిందని ఆర్బీఐ డేటా పేర్కొంది. అక్టోబర్‌లో క్రెడిట్ కార్డుపై సగటున రూ.16,343 ఖర్చు చేస్తే, నవంబర్‌లో అది రూ.14,280కి పడిపోయింది. అయితే, వరుసగా తొమ్మిదో నెల నవంబర్‌లో క్రెడిట్ కార్డుల వినియోగం రూ.లక్ష కోట్ల మార్క్‌ను దాటింది.

అక్టోబర్‌లో ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్స్‌పై క్రెడిట్ కార్డుతో సగటున రూ.9473 ఖర్చు చేస్తే, నవంబర్‌లో రూ.8495కు దిగి వచ్చింది. అక్టోబర్‌లో క్రెడిట్ కార్డుపై 3.2 లావాదేవీలు నమోదైతే, సెప్టెంబర్‌లో 2.9 లావాదేవీలుగా రికార్డయ్యాయి. జూన్‌లో క్రెడిట్ కార్డులపై సగటున రూ.13,857 ఖర్చు చేస్తే, జూలైలో రూ.14,478 వినియోగించారు.

ఫెస్టివ్ సీజన్ ముగియడంతోపాటు అధిక ధరల ప్రభావంతో క్రెడిట్ కార్డుల వినియోగం తగ్గుముఖం పట్టిందని ఐడీబీఐ క్యాపిటల్ అనలిస్ట్ బంటీ చావ్లా చెప్పారు. అయితే, రాబోయే నెలల్లో క్రెడిట్ కార్డు వినియోగం పుంజుకుంటుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు.

సింగరేణి భూముల అప్పగింతలో వేగం పెంచాలి

-చెన్నూర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బాల్క సుమన్

హైదరాబాద్, డిసెంబర్ 26: రామకృష్ణాపూర్, మందమర్రి మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనుల కోసం కావాల్సిన సింగరేణి భూములు రెవెన్యూశాఖకు అందించే ప్రక్రియ వేగవంతం చేయాలని చెన్నూర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ కోరారు. హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో ఆదివారం చెన్నూర్ నియోజకవర్గంలోని సింగరేణి ప్రాంత సమస్యలపై సింగరేణి, ప్రభుత్వ అధికారులతో స మన్వయ సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని చెన్నూ

క్రికెట్ రంగానికి కలిసిరాని 2022

న్యూ డిల్లీ డిసెంబర్ 26 (ఎక్స్ట్రాస్ న్యూస్);2022 మరి కొన్ని రోజుల్లో కాలగర్భంలో కలిసిపోతుంది. వివిధ రంగాల్లో ఈ ఏడాదిలో జరిగిన విశేషాలు అందరూ నెమరేసుకుంటున్నారు. ప్రధానంగా క్రికెట్ రంగానికి 2022 కలిసి రాదనే చెప్పవచ్చు. సంవత్సర ఆరంభంలో కాస్త అనుకూల ఫలితాలు వచ్చినా.. ఓవరాల్ గా మాత్రం తీవ్ర విషాధాన్నే మిగిల్చింది. టీ20 ఆసియా కప్ ఓటమితో పాటు పాకిస్తాన్ బంగ్లాదేశ్ చేతుల్లో ఓడిపోయిన రికార్డు ఈ సంవత్సరంలో టీమిండియాను మరింత కృంగదీసింది.. ఈ సంవత్సరం మొత్తం భారత జట్టు 67 మ్యాచ్ లు ఆడింది. అందులో 43 విజయాలు సాధించింది. 20 ఓడిపోయింది. వీటిలో ఆరు పరాజయాలు మాత్రం అభిమానులను తీవ్ర నిరాశకు గురి చేశాయి. 2021-22 సంవత్సరం టీ20 ఫార్మాట్ లో భారత్ కు చేదు అనుభవమే మిగిల్చింది. టీ-20 అంతర్జాతీయ సిరీస్ లో భారత్ గ్రూప్ స్టేజ్-5 మ్యాచ్ లు ఆడింది. వీటిలో నాలుగు మ్యాచ్ లు విజయం సాధించి సెమీస్ కు చేరింది. ఆ తరువాత ఇంగ్లాండ్ చేతిలో ఓడి ఇంటికి పయనమైంది. అయితే ప్రపంచ కప్ చేజారడంతోపాటు చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్ చేతిలో ఓటమి పాలైంది. ఈ మ్యాచ్ భారత్ 10 వికెట్ల తేడాతో పరాజయం కావడం తీవ్ర ఆవేదనకు గురి చేసింది.వన్డే సిరీస్ లోనూ భారత్ కు ఈఏడాది కలిసి రాలేదు. దక్షిణాఫ్రికాతో ఆడిన 3-0 సిరీస్ ను కోల్పోయింది. ఆ తరువాత బంగ్లాదేశ్ తో జరిగిన వన్డే సిరీస్ లోనూ ఇండియా ఓడిపోయింది. 2-1 తేడాతో బంగ్లాదేశ్ కప్ సాధించింది. మొత్తం ఈ ఏడాదిలో భారత్ 24 మ్యాచ్ లు ఆడగా.. 14 మాత్రమే గెలుచుకుంది.దక్షణాఫ్రికాతో జరిగిన టెస్ట్ క్రికెట్లోనూ ఇండియా పరాజయం పాలైంది. తొలి మ్యాచ్ విజయం సాధించిన భారత్ కు ఆశలు పెరిగినా.. ఆ తరువాత పేవల ప్రదర్శనతో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. ఈ ఏడాది మొత్తంగా 7 మ్యాచ్ లు ఆడిన టీమిండియా నాలుగు మాత్రమే విజయం సాధించింది.ఓ వైపు ఇలా వరుస ఓటమిలతో పాటు టీమిండియా జట్టులో వివాదాలు విమర్శలు పెద్ద ఎత్తున వచ్చాయి. టీ 20 ప్రపంచ కప్ చేజారడంతో కెప్టెన్ విరాట్ కోహ్లీపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఆ తరువాత సఫారీలు సైతం భారత్ ను ఓడించడంతో విరాట్ కోహ్లి తీవ్ర మనస్థాపం చెంది తన కెప్టెన్సీ పదవికి రాజీనామా చేశారు.దీంతో కెప్టెన్ గా రోహిత్ శర్మ నియామకమయ్యారు. అయితే రోహిత్ ఆధ్వర్యంలోనూ భారత్ ఆట తీరు మెరుగుపడలేదు. ఆయన ప్రదర్శన అంతంత మాత్రంగానే ఉండడంతో పలు మ్యాచ్ లు ఓడిపోవాల్సి వచ్చింది. వీటికి తోడు కొందరు ప్రముఖుల ఆటగాళ్లకు గాయాలు కావడం జట్టును మరింత బలహీనం చేసింది. మొత్తంగా 2022 సంవత్సరం ఇండియన్ క్రికెట్ కు కలిసి రాలేదని చెప్పవచ్చు.

గచ్చిబౌలిలో టిప్పర్ బీభత్సం.. ఒకరు మృతి, ఐదుగురికి గాయాలు

హైదరాబాద్, డిసెంబర్ 26: హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో టిప్పర్ వాహనం బీభత్సం సృష్టించింది. గచ్చిబౌలిలోని విప్రో చౌరస్తాలో వేగంగా దూసుకొచ్చిన టిప్పర్ అదుపుతప్పడంతో సిగ్నల్ వద్ద ఆగి ఉన్న నాలుగు కార్లు, రెండు బైక్‌లపైకి దూసుకెళ్లింది. దీంతో ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా, మరో ఐదుగురు గాయపడ్డారు. ప్రమాదం ధాటికి వాహనాలు నుజ్జునుజ్జు అయ్యాయి.

సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. మృతుడిని స్విగ్గీ డెలివరీ బాయ్ నసీర్‌గా గుర్తించారు. గాయపడిన వారిలో అబ్దుల్ అనే విద్యార్థికి కాలు విరిగిందని చెప్పారు.

బ్రౌన్ గ్రంథాలయంలో అధికార భాషా సంఘం అధ్యక్షుడు విజయబాబు

అమరావతి: డిసెంబర్ 26:యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రాన్నిఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు సోమవారం సందర్శించారు. ఆయన గ్రంథాలయ ప్రాంగణంలోని సి.పి.బ్రౌన్, డా? జానమద్ది హనుమచ్ఛాస్త్రి, సి.కె.సంపత్ కుమార్ విగ్రహాలకు పూలమాల సమర్పించి నివాళులర్పించారు. కేంద్రంలో ఉన్న బ్రౌన్ రచనలను, మెకంజీ కైఫియత్తులను, తాళపత్ర గ్రంథాలను, తామ్రపత్రాన్ని, చేతితో తయారు చేసిన కాగితాలను, కేంద్రం ముద్రించిన గ్రంథాలను చూసి హర్షం వ్యక్తం చేశారు.

పుస్తకాల నిర్వహణ , ప్రాచీన రాతప్రతులను భద్రపరచడం, అన్నిరకాల పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను అందుబాటులో ఉంచడం, విశ్వవిద్యాలయాల్లో పరిశోధన చేసే పరిశోధకులకు తోడ్పడే సిద్ధాంత గ్రంథాలను ఎంతో బాగుందన్నారు. ఈ సందర్భంగా ఆయన సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన -. సంచాలకులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సలహామండలి సభ్యులు జానమద్ది విజయ భాస్కర్, గ్రంథాలయ సిబ్బంది కలసి పి.విజయబాబును శాలువతో సత్కరించి, గ్రంథాలయ ప్రచురణలను బహూకరించారు.

దోపిడి రహిత సమ సమాజ నిర్మాణమే సిపిఐ ధ్యేయం

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 26: (నేటినిజం ప్రతినిధి): అంతరాలు లేని సమ సమాజ స్థాపన, దోపిడి రహిత సమాజం కోసం కార్మిక కర్షక శ్రేయస్సుకై మార్క్స్ లేని నిజం సిద్ధాంతాన్ని ఆచరిస్తూ వర్గ దృక్పథం తో పని చేయడమే సిపిఐ ధ్యేయం అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కార్యదర్శి కడారి రాములు ..సోమవారం వేములవాడ పట్టణంలో కమ్యూనిస్టు పార్టీ 98వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎర్రజెండాను ఎగర వేశారు..ఈసందర్భంగా అమరవీరులకు జోహార్లు అర్పించారు..ఆసంతరం సిపిఐ రాములు మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న నాగపూర్ లోని కాన్పూర్ లో సిపిఐ ఆవిర్భవించిందని నాడు భారతదేశాన్ని పరిపాలిస్తున్న బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా దేశ స్వతంత్రం కావాలని పోరాడిన పార్టీ సిపిఐ అని పేర్కొన్నారు.. స్వాతంత్రం అనంతరం నిరంకుశ నైజాం రాసరిక పాలనలో దున్నే వాడికే భూమి కావాలని పోరాడిందని వేలాదిమంది అమరులయ్యారని వివరించారు.. రాజాభరణాలు రద్దు బ్యాంకులు జాతీయం చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను నెలకొల్పాలని పోరాడి సాధించిందని తెలిపారు.. ప్రజా రైతు కార్మిక విద్యార్థి యువజన మహిళ వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు కొనసాగిస్తుందని, ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మ వద్దని ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమిస్తూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలుకల్పించాలని డిమాండ్ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి దేవరాజ్, శ్రీలం నరసయ్య, గా జుల పోశెట్టి కుమ్మరి కొమురయ్య, గంగ రాజవ్వతదితరులు పాల్గొన్నారు.

బంగ్లాదేశ్‌లో జరగనున్న అంతర్జాతీయ కరాటే పోటీలకు ఎంపికైన సి ఎస్ కే ఐ క్రీడాకారులు

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 26: (నేటినిజం ప్రతినిధి): ఈ నెల 27 నుండి 29 వ తేదీ వరకు బంగ్లాదేశ్ లోని దాకా నగరంలో జరగనున్న అంతర్జాతీయ కరాటే పోటీలకు కరీంనగర్ జిల్లా కు చెందిన కాంటినెంటల్ షోటోకాన్ కరాటే డో ఇండియా నేషనల్ అకాడమీ నుండి 6 గురు క్రీడాకారులు ఎంపికైనట్లు సి. ఎస్.కె ఐ చీఫ్, కాయ్ జాతీయ సంయుక్త కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ. శ్రీనివాస్ తెలిపారు. సీనియర్ 65 కిలోలవెయిట్ క్యాటగిరిలో జె . శ్వేత, 15 సం "విభాగము 45 కిలోల వెయిట్ క్యాటగిరి లో డి.రిషికేశ్వర్,పి శ్రీనిధి 14 సం " 53 వెయిట్ క్యాటగిరిలో,జి. అనన్య 9 సం"32 కిలోల వెయిట్ క్యాటగిరిలో,సిహెచ్. శ్రివర్షిని 10 సం" 51 కిలోల క్యాటగిరిలో,సిహెచ్. అమృత్విక 7 సం" 20 కిలోల వెయిట్ క్యాటగిరిలో సెలెక్ట్ అయినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారులను సి ఎస్ కె ఐ ఛైర్మన్ చల్ల హరిశంకర్, కార్యదర్శి మాడుగుల ప్రవీణ్, కోశాధికారి వంగల శ్రీధర్,ఉపాధ్యక్షులు పెద్ది సందీప్ లు అభినందించారు.

సీబీఐ అధికారులు మా ఇంట్లోనే ఆఫీస్ తెరుచుకోవచ్చు: తేజస్వియాదవ్

పట్నా, డిసెంబర్ 26: యునైటెడ్ ప్రొగ్రెసివ్ అలయన్స్-1 (యూపీఏ-1) హయాంలో రైల్వే శాఖలో జరిగిన అవినీతికి సంబంధించి సీబీఐ అధికారులు మరోసారి ఆర్జేడీ అధినేత, బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్‌ను విచారించనున్నారు. ఈ కేసులో ఇప్పటికే లాలూను విచారించి దర్యాప్తు ముగించిన అధికారులు మరోసారి కేసును రీఓపెన్ చేస్తున్నారు. ఈ మేరకు లాలూ ప్రసాద్ యాదవ్‌కు నోటీసులు ఇచ్చారు.

దీనిపై లాలూప్రసాద్ యాదవ్ తనయుడు తేజస్వియాదవ్ తనదైన శైలిలో స్పందించారు. సీబీఐ అధికారులు ఒకసారి ఈ కేసులో దర్యాప్తు చేపట్టి ఎలాంటి అవినీతిని నిరూపించలేకపోయారని, ఇప్పుడు మరోసారి కేసును తిరగదోడుతున్నారని ఆరోపించారు. తన తండ్రి జీవితం తెరిచిన పుస్తకం లాంటిదని వ్యాఖ్యానించారు. సీబీఐ అధికారులు కావాలనుకుంటే మా ఇంట్లోనే ఆఫీస్ తెరుచుకుని, మమ్ములను రోజూ విచారించవచ్చని వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు.

గులాం అహ్మద్ హుస్సేన్ కూతురి రిసెప్షన్‌కు హాజరైన ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ

కరీంనగర్, డిసెంబర్ 26: (నేటినిజం ప్రతినిధి): ఎంఐఎం నగర అధ్యక్షుడు.. తెలంగాణ హజ్ కమిటి సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ చిన్న కూతురు డాక్టర్ నబా కైఫ్-నోమాన్ ల రిసెప్షన్ నిజామాబాద్ నగరంలోని ఎన్ ఎన్ ప్యాలేస్ లో జరిగింది. ఈ వివాహ వేడుకకు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ.. నిజామాబాద్ పోలీసు కమిషనర్ ఎస్సారార్ నాగరాజు, డిప్యూటీ మేయర్ ఇద్రీస్, ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు షకీల్, జాయింట్ సెక్రటరీ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి, కరీంనగర్, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేటర్లు హాజరై గులాం అహ్మద్ కు, వరుడు నోమాన్ లకు శుభాకాంక్షలు తెలిపారు. కరీంనగర్ లో నిర్వహించిన వివాహ వేడుకకు ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తన మూడవ కూతురు వివాహం అదేరోజు ఉండటంతో, విదేశాల నుండి, దేశంలోని పలు ప్రాంతాల నుండి అసదుద్దీన్ ఒవైసీ కుటుంబ సభ్యులు, బంధువులు రావడంతో, ఈనెల 23న వీ కన్వెన్షన్ లో జరిగిన గులాం అహ్మద్ కూతురి వివాహ వేడుకకు హాజరు కాకపోవడంతో ప్రజల్లో, పార్టీ శ్రేణుల్లో, అభిమానులలో పలు రకాల అపోహలు, నైరాశ్యం నెలకొంది. ఈనేపథ్యంలో తన ఇంట్లో వివాహ సందడి ఉన్నప్పటికీ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ నిజామాబాద్లో జరిగిన రిసెప్షన్ కు హాజరు కావడంతో కార్యకర్తల్లో, అభిమానుల్లో ఉత్సాహం ఉరకలెత్తింది. గులాం అహ్మద్ హుస్సేన్ పై అధినేత అసదుద్దీన్ ఒవైసీకి ఉన్న ప్రేమ అంతా ఇంతా కాదని మరోసారి రుజువైందని, దీనితో అపోహలు పటాపంచలయ్యాయని పార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేశారు. తనపై అపారమైన ప్రేమతో రిసెప్షన్ కు హాజరైన అధినేత అసదుద్దీన్ ఒవైసీకి గులాం అహ్మద్ కృతజ్ఞతలు తెలిపారు. తన చివరి శ్వాస వరకు తాను ఎంఐఎం లోనే ఉంటానని, అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు, ఆయన అడుగుజాడల్లో నడుచుకుంటానని జీవితాంతం ఉంటానని గులాం అహ్మద్ స్పష్టం చేశారు.

ప్రపంచ నంబర్ 1 కావడం ఇప్పటికీ కలలా అనిపిస్తోంది : సూర్యకుమార్ యాదవ్

హైదరాబాద్, డిసెంబర్ 26:టీమిండియాలో ప్రస్తుతం సూర్యకుమార్ యాదవ్ ఒక నయా సంచలనం. టీ 20 వరల్డ్ కప్, న్యూజిలాండ్ సిరీస్‌లో విధ్వంసక ఇన్నింగ్స్‌లు ఆడిన సూర్య టీ20ల్లో వరల్డ్ నంబర్ 1 స్థానానికి ఎగబాకాడు. అయితే.. టీ20ల్లో అగ్రస్థానానికి చేరుకోవడం అనేది ఇప్పటికీ అంతా కలలా ఉందని అతను అంటున్నాడు. టీ20ల్లో తన సక్సెస్ గురించి పీటీఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ.. టీ 20ల్లో నంబర్ 1 బ్యాటర్‌గా నిలవడం అనేది ఇప్పటికీ అంతా కలలానే ఉంది. నువ్వు టీ 20ల్లో టాప్ ప్లేయర్ అవుతావని ఒక ఏడాది క్రితం ఎవరైనా నాతో అంటే ఎలా స్పందించేవాడినో. నేను ఈ ఫార్మాట్‌లో అడుగుపెట్టినప్పుడు ఉత్తమంగా ఆడాలనుకున్నా. అందుకోసం బాగా కష్టపడ్డాను అని సూర్య చెప్పాడు. వచ్చే ఏడాది స్వదేశంలో జరగబోయే వన్డే వరల్డ్ కప్ జట్టులో చోటు దక్కించుకోవడం మీద సూర్య దృష్టి పెట్టాడు.

అంతేకాదు స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మతో కలిసి డ్రెస్సింగ్ రూమ్ పంచుకోవడం తన అదృష్టమని సూర్య అన్నాడు. రోహిత్ శర్మ తనకు పెద్దన్న లాంటి వాడని సూర్య తెలిపాడు. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ తరఫున అదరగొట్టిన సూర్య జాతీయ జట్టులో చోటు సంపాదించాడు. 2021లో భారత టీ20 జెర్సీ వేసుకున్న సూర్య తన మార్క్ షాట్లతో అలరించాడు. సుడిగాలి ఇన్నింగ్స్‌లు ఆడుతూ టీమిండియాలో తన ప్లేస్ శాశ్వతం చేసుకున్నాడు. ఈ ఏడాది వెయ్యి పరుగులు చేసిన భారత ఆటగాడిగా సూర్య గుర్తింపు సాధించాడు. అంతేకాదు రెండు సెంచరీలు కొట్టాడు. ఆస్ట్రేలియాలో జరిగిన టీ 20 వరల్డ్ కప్‌లో189.68 స్ట్రైక్ రేటుతో 239 రన్స్ చేశాడు. ఈ టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన మూడో ఆటగాడిగా నిలిచాడు.

రిలయన్స్ ఫౌండేషన్ యంగ్ ఛాంప్స్ స్కాలర్స్ అభివృద్ధికి యకుల్ట్ భాగస్వామ్యం చేసుకున్న రిలయన్స్ ఫౌండేషన్

హైదరాబాద్, డిసెంబర్ 26: రిలయన్స్ ఫౌండేషన్,రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సి ఎస్ ఆర్ విభాగం మరియు యాకుల్ట్ డానోన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,జపనీస్ మరియు ఫ్రెంచ్ జాయింట్ వెంచర్ కంపెనీ ద్వారా ఆర్ ఎఫ్ ఎఫ్ సి ప్రోబయోటిక్స్ దాని సంబంధిత క్లినికల్ రీసెర్చ్ ఆర్గనైజేషన్‌లలో గ్లోబల్ లీడర్, రిలయన్స్ ఫౌండేషన్ యంగ్ ఛాంప్స్ తో భాగస్వామ్యాన్ని ప్రకటించింది.అసోసియేషన్ స్కాలర్ లకు ఆసియా అంతటా అంతర్జాతీయ యూత్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లకు యాక్సెస్‌ను అందిస్తుంది.యాకుల్ట్ బృందం ప్రోబయోటిక్స్ మరియు పోషకాహారం గురించి జ్ఞానాన్ని పంచుకోవడానికి ఇన్‌స్టిట్యూట్‌లోని కోచింగ్ మరియు పనితీరు బృందాలతో కలిసి పని చేస్తుంది, తద్వారా స్కాలర్స్ సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుంది. వయస్సులో ఉన్న క్లబ్ ఫుట్‌బాల్ ఆటగాళ్లతో ఎక్స్ఛేంజీలు, శిక్షణ మరియు జ్ఞానాన్ని సంయుక్తంగా పంచుకోవడానికి, స్కాలర్స్ ఆసియా లోని వేర్వేరువయస్సు-గ్రూపుల టోర్నమెంట్‌లలో పాల్గొనే అవకాశాన్ని పొందుతారు,ఈ టై-అప్ జపాన్ మరియు భారతదేశం మధ్య క్రీడలపై విజ్ఞాన భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి సహాయపడుతుంది, ఇది యువ ఆటగాళ్ల అభివృద్ధికి సహాయపడుతుంది.

జట్టు గతంలో, భారతదేశం మరియు ఇంగ్లాండ్‌లోని ప్రీమి యర్ లీగ్‌లోని జట్లతో ఆడింది. అక్టోబర్ 2022లో, యు 14 జట్లు మలేషియా నూవర్‌వోక్ కప్ 2022లో పాల్గొన్నాయి, ఇది యూరోపియన్, ఏషియన్ , జపనీస్ యూత్ టీమ్‌లతో జరిగింది. జట్టు జపాన్‌లో 2023లో సానిక్స్ ఇంటర్నే షనల్ కప్ అని పిలువబడే టాప్ లెవల్ యు 17 టోర్నమెంట్‌లలో ఒకదానిలో పాల్గొనేందుకు జపాన్ వెళ్లాల్సి ఉంది.

ఐఎంఎఫ్ఎల్ వైన్ ధరలు పెంచాల్సిందిగా కోరుతున్న ఐఎస్‌డబ్ల్యుఏఐ

హైదరాబాద్, డిసెంబర్ 26:ప్రీమియం ఆల్కోబేవ్ రంగానికి చెందిన అత్యున్నత సంస్థ ఇంటర్నేషనల్ స్పిరిట్స్ అండ్ వైన్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఐఎస్‌డబ్ల్యుఏఐ), ఇప్పుడు ఆల్కోబేవ్ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించవలసినదిగా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది. ద్రవ్యోల్బణ ఆధారిత ధరల సూచీని ఆల్కోబేవ్ పరిశ్రమ కోసం ఏర్పాటుచేయాల్సిందిగా ప్రభుత్వానికి ఐఎస్‌డబ్ల్యుఏఐ విజ్ఞప్తి చేసింది. ద్రవ్యోల్బణం పెరగడం, ఉత్పత్తి వ్యయం భరించరానిదిగా మారిన పరిస్థితిల్లో ఆల్కోబేవ్ రంగాన్ని కాపాడటానికి ఇది మార్గమని అభ్యర్థిస్తుంది.

గత ఐదు సంవత్సరాలుగా కీలకమైన ముడి పదార్థాలు ? ఎక్స్ట్రా న్యూట్రల్ ఆల్కహాల్ (ఈఎన్ఏ), ప్యాకేజింగ్‌మెటీరియల్, ఓవర్‌హెడ్ వ్యయాలు గణనీయంగా పెరిగాయని, ఇన్‌పుట్ మెటీరియల్స్‌పై 2% జీఎస్‌టీ చెల్లిస్తున్నప్పటికీ దానిని తిరిగి పొందే అవకాశం లేకపోవడం చేత తయారీ ఖర్చులు గణనీయంగా పెరుగుతున్నాయి.

ఐఎస్‌డబ్ల్యుఏఐ సీఈఓ నీతా కపూర్ మాట్లాడుతూ ఆల్కోబేవ్ పరిశ్రమకు తక్షణమే ఉపశమనం కల్పించాల్సిందిగా తెలంగాణా ప్రభుత్వంను అభ్యర్థిస్తున్నామన్నారు. ఉత్పత్తి వ్యయం భరించలేని రీతిలో మారిందని, ఇతర రంగాలు ద్రవ్యోల్బణానికి అనుగుణంగా ధరలు పెంచుకుంటున్నప్పటికీ ఆల్కహాల్ బేవరేజస్ మాత్రం ఆ వ్యయభారాన్ని వినియోగదారులపై మోపలేకపోతుండటం చేత తీవ్రమైన ఆర్థిక ఒత్తిళ్లను ఎదుర్కొంటుందన్నారు. పెరుగుతున్న వ్యయానికి అనుగుణంగా ధరలు పెంచకపోతే ఆల్కోబేవ్ వ్యాపారం మనుగడ సాధించలేదన్నారు.

ఐఎస్‌డబ్ల్యుఏఐ సెక్రటరీ జనరల్ సురేష్ మీనన్ మాట్లాడుతూ "గత నాలుగు సంవత్సరాలుగా పన్నులు, సుంకాలు పెరిగాయి. దీని కారణంగా వినియోగదారులకు భారం పెరిగింది కానీ సరఫరాదారులకు ధరలు మాత్రం పెరగలేదు. ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్ (ఐఎంఎఫ్ఎల్) మరియు వైన్స్‌పై 100?2000 రూపాయలను ఒక్కో కేస్‌పై పెంచేందుకు అనుమతించాల్సిందిగా తెలంగాణా ప్రభుత్వంను ఐఎస్‌డబ్ల్యుఏఐ కోరుతుంద"న్నారు.

బీఐఓ ఉత్పత్తులను గురించి నీతా కపూర్ మాట్లాడుతూ "గత 3?4 సంవత్సరాలుగా బాటిల్డ్ ఇన్ ఆరిజన్ (బీఐఓ) ఉత్పత్తులపై ఇన్‌పుట్ వ్యయం గణనీయంగా పెరిగింది. అయినప్పటికీ బాటిల్డ్ ఇన్‌ఆరిజన్ (బీఐఓ) ఉత్పత్తుల ధరలు పెరగలేదు. ధరల పెంపుదలలో ఆల్యస్యం కారణంగా బీఐఓ ఉత్పత్తుల సరఫరా కూడా డోలయామానంలో పడింది. ప్రభుత్వానికి ప్రతి కేస్‌పై అత్యధిక ఆదాయాన్ని బీఐఓ అందిస్తుంది. ఈలభ్యత తక్కువైతే రాష్ట్ర ఆదాయం కూడా గణనీయంగా పడిపోతుంది" అని అన్నారు.

దోస్త్, మహీంద్రా యూనివర్శిటీ భాగస్వాములు- యువత మానసిక క్షేమమే లక్ష్యం

హైదరాబాద్, డిసెంబర్ 26: భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మల్టీడిసిప్లినరీ ఎడ్యుకేషనల్‌లో ఒకటైన మహీంద్రా విశ్వవిద్యాలయం, మానసిక శ్రేయస్సును పెంపొందించడానికి రూపొందించిన భారతదేశంలోని మొట్టమొదటి అతిపెద్ద ఆన్‌లైన్ మానసిక ఆరోగ్యం భావోద్వేగ వెల్నెస్ ప్లాట్ ఫామ్‌లలో ఒకటైన యువర్‌దోస్ట్‌తో పరస్పర సహకారము తీసుకుంటున్నట్లు ఇరు సంస్థలు ప్రకటించాయి . ఈ సహకారం మహీంద్రా విశ్వ విద్యాలయం సంపూర్ణ అభ్యాస వాతావరణాన్ని నెలకొల్పడానికి వీలు కల్పిస్తుంది, ఇది విద్యాపరమైన నైపుణ్యాన్ని పెంపొందించడమే కాకుండా విద్యార్థులకు మానసిక, సామాజిక, మానసిక భావోద్వేగ శ్రేయస్సును నిర్ధారిస్తుంది.డిప్రెషన్, వికలాంగ ఒత్తిడి, ఆందోళన లేదా తీవ్రమైన ఆత్మహత్య ఆలోచనలు వంటి మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న విద్యార్థులకు మద్దతు ఇవ్వడం ఈ భాగస్వామ్యం యొక్క లక్ష్యం. ఈ చొరవలో భాగంగా, విద్యార్థులకు పూర్తి గోప్యత, అజ్ఞాతం తో వెయ్యికి పైగా నిపుణుల నుండి ఏళ్ళ వేళల ప్రొఫెషనల్ కౌన్సెలింగ్ సేవలు అందించబడతాయి. ఇది విద్యార్థులు కెరీర్, ఆందోళన, సమయ నిర్వహణ, విశ్వాసాన్ని పెంపొందించడం, తోటివారి ఒత్తిడి లేదా తమలో తాము మెరుగైన సంస్కరణగా మారకుండా నిరోధించే ఏదైనా గురించి వారి ఆందోళనలను పంచుకోవడానికి అనుమతిస్తుంది. ఆందోళన, నిస్పృహ, మొదలైన మానసిక ఆరోగ్య సమస్యలతో ముడిపడి ఉన్న అనివార్యమైన ప్రతికూలతలను ఎదుర్కోవడానికి అవసరమైన జ్ఞానం సామర్థ్యాలను పొందడంలో క్రియాశీల క విధానం విద్యార్థులకు సహాయం చేస్తుంది. భావోద్వేగ శ్రేయస్సు ఆశావాదం యొక్క ఉన్నత స్థాయిలు, రెండు సానుకూల మనస్తత్వ శాస్త్ర నిర్మాణాలు. కళాశాల విద్యార్థులు నివేదించారు, వారు తమ కళాశాల అనుభవంతో ఉన్నత స్థాయి ఆనందాన్ని సంతృప్తిని వ్యక్తం చేస్తున్నట్లు తాము విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

CHANGE OF NAME

I, Smt. Geeta Basappa Sani D/o.Basappa Sani, R/o Hydershakote, R.R.DIST., shall henceforth be known as **Smt. Geeta Devarakonda W/o. Viswanath Devarakonda,** Objections, if any may be forwarded to the undersigned.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.